


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 3 సెప్టెంబర్ 2025 పేజీలు 11


### ఆరు నెలల వేతనాలు

# వెంటనే విడుదల చేయాలి

● మోడల్ స్కూల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి ● పాఠశాల డైరెక్టరేట్ ముట్టడి ● రవీంద్ర భారతి నుంచి విద్యాశాఖ డైరెక్టర్ వరకు ర్యాలీ ● ఏజెన్సీని రద్దుచేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి ● సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి ● ఒకటో తారీఖున జీతాలు చెల్లించాలి ● నిత్యావసర సరుకులు కొనలేని స్థితిలో మోడల్ స్కూల్ ఉద్యోగులు ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆగ్రహం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత ఆరు నెలలుగా ప్రభుత్వం, మోడల్ స్కూల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు ఇవ్వకపోవడంతో నిత్యవసర వస్తువులు కొనలేని దయనీయ స్థితిలో ఉద్యోగులు ఉండడం దౌర్భాగ్యం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సైఫాబాద్ లోని పాఠశాల డైరెక్టరేట్ ను ముట్టడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్ కృష్ణయ్య ఉద్యోగులు, బీసీ నేతలతో కలిసి రవీంద్ర భారతి నుంచి విద్యాశాఖ డైరెక్టర్ రేటు వరకు ర్యాలీగా వచ్చారు. ఈ సమయంలో పోలీసులు ర్యాలీని చెదరగొట్టేందుకు ప్రయత్నించడంతో ఘర్షణ వాతావరణం నెలకొని గందరగోళానికి దారితీసింది. అయినా ఆర్ కృష్ణయ్య పోలీసుల వలయాన్ని ఛేదించుకొని ఉద్యోగులతో

మిగతా 2లో

### అన్ని పాఠశాలల్లో-కళాశాలల్లో

# మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

### రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని,అన్ని ప్రభుత్వ పాఠశాలలో,కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఏస్సీ, ఏస్టీ,మైనార్టీలు,వికలాంగుల,వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మంగళవారం తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ అండ్ హాస్టల్ ఫర్ బాయ్స్,భవనాన్ని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు భారత ప్రభుత్వం మైనార్టీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రూ. 8. 75కోట్ల వ్యయంతో చేపట్టామన్నారు. 160 మంది విద్యార్థులకు ఆధునీక విద్యా,వసతి సదుపాయాలు అభించనున్నాయని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో మైనార్టీ గురుకులాలు, జూనియర్ కాలేజీలు,సవతి గృహాలు వేగంగా పూర్తి అవుతున్నాయన్నారు. ఇప్పటికే 80శాతం పనులు పూర్తి అయ్యావని, మిగిలిన 20శాతం పనులు పూర్తి చేయడానికి సుమారు రూ. 40 కోట్లు అవసరమని,దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ విషయాన్ని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫిఉల్లా,టిజి. ఎం. ఆర్. ఈ. ఐ. ఎస్. అధ్యక్షులు ఫహీం ఖురేషితోకల్సి ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రుల దృష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల్లో రూ. 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా కాన్సెప్ట్‌కింద ఏస్సీ,ఏస్టీ,మైనార్టీ గురుకులాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఒకే క్యాంపస్‌లో ప్రాథమిక స్థాయినుంచి డిగ్రీవరకు విద్యా సదుపాయాలు కల్పించే సమగ్ర ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు వెళ్ళుతుందని, ఉస్మానియా యూనివర్సిటీ

మిగతా 2లో

# ఐటీ కారిడార్‌లో ప్రజా రవాణా సేవలను మరింతగా విస్తరిస్తున్నాం



### టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్

### అందుబాటులోకి 275 ఎలక్ట్రిక్ బస్సులు




మాదాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో ప్రజా రవాణా సేవలను మరింతగా విస్తరిస్తున్నామని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. ఐటీ కారిడార్‌లో ప్రస్తుతం 200 ఎలక్ట్రిక్ బస్సులు సేవలందిస్తుండగా.. త్వరలోనే మరో 275 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ), అసోసియేటేడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా(అసోచామ్), తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ కౌన్సిల్(టీఎఫ్ఎంసీ) సంయుక్తంగా ఐటీ కారిడార్‌లో మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనపై సాఫ్ట్‌వేర్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాయి. హైదరాబాద్ హైటెక్ సిటీలోని టెక్ మహీంద్ర క్యాంపస్‌లో సోమవారం సాయంత్రం జరిగిన ఈ సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. ఐటీ కారిడార్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల రవాణా అవసరాలకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగులకు క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఐటీ కంపెనీలకు అద్దెకు బస్సులు ఇచ్చే సదుపాయాన్ని కల్పించామని వెల్లడించారు. ఎలక్ట్రిక్ బస్సులతో పాటు మెట్రో డీలక్స్ బస్సులు అద్దెకు

మిగతా 2లో

## గణేష్ మండపాలను దర్శించిన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్, వాజ్ పేయి నగర్, వినాయక్ నగర్ తదితర కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాథుల మండపాలను మంగళవారం కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, స్థానిక బీజేపీ నాయకులతో కలసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలో పాల్గొని విఘ్నేశ్వరుడి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, కార్పొరేటర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంత రం ఆయా మండపాల వద్ద భక్తులకు ఏర్పా టు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఓం ప్రకాష్, సాయి సురేష్,జగదీశ్ చారి, లక్ష్మీ, జ్యోతిర్మయి, సుమలత, తిరుమల, శ్రీనివాస్, గోపాల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆరు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**మొదటి పేజి తరువాయి** :కలిసి కమిషనర్ కార్యాలయం వద్దకు చేరుకొని రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన గద్గద స్వరంతో ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. ప్రభుత్వం మారిన రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీవితాలు మారలేదని ఆవేదన చెందారు. మోడల్ స్కూల్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవడంతో పిల్లల పాఠశాల ఫీజులు, స్కూలు బ్యాగులు, నిత్యవసరాలు కొనలేని దయనీయ స్థితిలో వారి కుటుంబాలు ఉండడం దౌర్భాగ్యకరమని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే మోడల్ స్కూల్ డైరెక్టర్ పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని, సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడంతో వారి ఈఎస్ఐ ,ఈపీఎఫ్ నష్టపోతున్నారని అన్నారు. సుప్రీంకోర్ గైడ్లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి, వారి నెల జీతం రూ .15 వేలు కూడా ఉండకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఒకటో తారీకు న జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డైరెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి నందగోపాల్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ, వెంకటేష్, కొండయ్య, యాదగిరి ,రామకృష్ణ, శ్రీకాంత్ , రవి తదితరులు పాల్గొన్నారు

## ఐటీ కారిడార్‌లో ప్రజా రవాణా సేవలను మరింతగా విస్తరిస్తున్నాం

**మొదటి పేజి తరువాయి** :ఇస్తున్నామని, ఐటీ సంస్థలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.ప్రైవేటు వాహనాల వినియోగం వల్ల ఐటీ కారిడార్ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకోవడం ఒక్కటే ట్రాఫిక్ నివారణకు ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ప్రజా రవాణాను ఉపయోగించడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ప్రతి ఐటీ సంస్థ కూడా ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించాలని, ఉద్యోగులకు ఆ దిశగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకునే ఉద్యోగులకు ప్రోత్సహకాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కోరారు.ఈ సమావేశంలో ఐటీ కారిడార్ లో అందిస్తోన్న రవాణా సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించారు. ఐటీ కారిడార్‌లో మెరుగైన రవాణా సేవల కోసం పలు ఐటీ సంస్థల ప్రతినిధులు సలహాలు, సూచనలు ఇవ్వగా.. వాటిని పరిగణలోకి తీసుకుంటామని ఆర్టీసీ ఉన్నతాధికారులు వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసోచామ్ సౌతర్న్ సెక్టార్ కో ఛైర్మన్, వర్చుసా వైస్ ప్రెసిడెంట్ కృష్ణ ఎదుల, టీఎఫ్ఎంసీ ప్రెసిడెంట్ సత్యనారాయణ మదాల, హెచ్ఆర్ హెడ్, టెక్ మహీంద్రా వినయ్ అగర్వాల్, ఆర్టీసీ ఈడీ లు ముని శేఖర్, రాజశేఖర్, సిటిఎం శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.




దివంగత ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గ కర్మన్ ఘాట్ లో ఆల వెంకట్ రెడ్డీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు .కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయల కొండ సునీల్ కుమార్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఈ పూరి బద్రీనాథ్ గుప్తా, బట్టు జంగయ్య యాదవ్ ,రాయిని రాజ్ కుమార్ ,గోపాల్ ముదిరాజ్, ఎలాగని ఉమేష్ గౌడ్ ,ఎడ్ల లక్ష్మణ్ యాదవ్, వంగ శ్రవణ్ కుమార్ రెడ్డి , కోయలకొండ సాయికుమార్, మీదింటి మహేష్ కుమార్ ,కోయలకొండ సాయినాథ్, రాహుల్ చారి తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు తెలిపారు.. **కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్....**

## నిమజ్జనోత్సవాన్ని శాంతియుతంగా జరుపుకోవాలి

### బీఆర్ఎస్ సీనియర్ నేత వంశీ ముదిరాజ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గణేష్ విగ్రహాల నిమజ్జనోత్సవాన్ని శాంతియుతంగా జరుపు కోవాలని బీఆర్ఎస్ సీని యర్ నేత వంశీ ముదిరాజ్ అన్నారు. మౌలాలి డివిజన్ పీబీ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని, ఆయన స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానిం చారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు మహ్మద్ ఉస్మాన్, మారెడ్డి రాజ శేఖర్ రెడ్డి,యాదగిరి, జైరామ్, గణేష్, సంతోష్, సందీప్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వినాయక మనసాస్మరామి



నల్లకుంట, మేజర్ న్యూస్: నిర్వహకుల ఆహ్వానం మేరకు గాంధీ నగర్ లో వి.వై.జె అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతిని దర్శించుకున్న ఐ.ఎన్.టి.యు.సి జాతీయ నాయకుడు ఆర్.డి.చంద్రశేఖర్,వి.ఎస్.టి వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎల్.డి.పాల్, ఆఫీస్ బేరర్స్ కె.రాజయ్య, ప్రభాకర్,ఎ.ఆర్.శ్రీనివాస్ యాదవ్, రణధీర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,విజయేందర్,నవిన్ బాబు, రాంమోహన్, మున్నూరు కాపు సంఘం నాయకుడు ఐ.శ్రీనివాస్ తదితరులు .ఈ సందర్భంగా నిర్వాహకులు ఆహ్వానితులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

### అన్ని పాఠశాలల్లో-కళాశాలల్లో

## మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి



**మొదటి పేజి తరువాయి** :అభివృద్ధికోసం ముఖ్యమం త్రి రూ.1000 కోట్లు కేటాయిస్తున్నారని,ఈ యూనివర్సిటీ వంద సంవత్సరాల చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని యువతకు ఇది ఒక కొత్త దిశ చూపుతుందన్నారు. 10వ తరగతి ఫలితాల్లో మైనార్టీ గురుకులాల విద్యార్థులు 98శాతం ఉత్తీర్ణత సాధించడం ఉపాధ్యాయుల అంకిత భావానికి నిదర్శనమంటూ అభినందించారు. గురుకులాల్లో ఆహార నాణ్యతపై వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని,అల్యూమినియం పాత్రలు వినియోగానికి రూ.7కోట్ల బడ్జెట్‌ను కేటాయించామని,గురుకులాలకుకూడా ఇదే విధానం త్వరలో అమలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని కార్పొరేట్ స్థాయి,సదుపాయాలతో గురుకులాలు,విశ్వవిద్యాలయాలు తీర్చిదిద్దడంద్వారా రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి భవిష్యత్తు బలపడేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఏమ్మెల్యే మాజీద్ హుస్సేన్,టి.జిఎం.ఆర్.ఈ.ఐ.ఎస్. అధ్యక్షులు ఫహీం ఖురేషి,మైనార్టీల సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫీఉల్లా,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ, డిప్యూటీ సెక్రెటరి జుబేగా బేగం, కార్పొరేటర్ జాఫర్‌ఖాన్,మైనార్టీ సంక్షేమ అధికారి అహ్మద్ ఇలియాస్,ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### 'మృదంగ కళాప్రవీణ' గోపాలకృష్ణన్!!

## వైభవంగా సంగీత నాట్య కళా సమాహారం!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : వీ.గోపాలకృష్ణన్‌కు 'మృదంగ కళాప్రవీణ' బిరుదు ప్రదానం చేసారు. రామానుజ కళా సాంస్కృతిక నైపుణ్యాభివృద్ధి సంస్థ ,ది మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో సంస్థ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. టాప్‌గ్రేడ్ మృదంగ కళాకారులు (ఆకాశవాణి, విశ్రాంత కళాకారులు) వీ.గోపాలకృష్ణన్ 'మృదంగ కళాప్రవీణ'బిరుదుతో ఘనంగా సత్కరించారు. కృష్ణం వందే జగద్గురుం కార్యక్రమాన్ని రామానుజ సంస్థ నిర్వహించింది. పద్మశ్రీ డా.ఎల్లా వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, డా.రాఘవాచార్యులు(సంగీత విద్వాంసులు), డా.బి.వైద్యనాథన్, , డా.డీఎస్ఆర్‌మూర్తి మృదంగ విద్వాంసులు, డా.బీఎస్ నారాయణన్,డా.సూరి వెంకటేశ్వర్లు అతిథులుగా పాల్గొన్నారు. .కూచిపూడి నృత్యగురువులు మౌనిక(మహబూబ్‌నగర్), గౌతమి(కేపీహెచ్‌బీ), కృష్ణప్రియ సంగీత గురువు(ఉప్పల్), శ్రీదేవి(వనపర్తి)-శిష్యబృందం చిన్నారుల సాంస్కృతిక వేడుకలు విశేషంగా అలరించాయి. సంస్థ వ్యవస్థాపకులు నడాధూర్ అనిల్ సంగీత నాట్య కళాసమాహారంలో పాల్గొన్న బాలలను, గురువులను ఆత్మీయంగా సత్కరించారు. బిరుదు, సన్మానం అందుకున్న డా.వీ.గోపాలకృష్ణను నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా నందికంటి శ్రీధర్ జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఎంబీసీ కార్పొ రేషన్ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కుడు నందికంటి శ్రీధర్ జన్మదిన వేడుకను మంగళవారం మౌలాలి డివిజన్ లో బీఆ ర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మౌలాలి చౌరస్తాలో సీనియర్ నాయకుడు సిలుముల కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హజరై కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారు లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాగ్యా నంద్ రావు, ఉస్మాన్, సత్తయ్య, ఉషశ్రీ, ఆది నారాయణ, సంతోష్ గుప్తా, వంశీ ముదిరాజ్, మహేష్ గౌడ్, కిరణ్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రహమత్‌నగర్ బూత్ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎఎమ్‌సి డైరెక్టర్ పన్యాల జైపాల్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల నేపథ్యంలో రమహత్‌నగర్ డివిజన్ ఇన్‌చార్జ్, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ఆదేశాను సారం బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నిర్వహించిన బూత్ కమిటీల సమావేశాలు జరిగాయని, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని అగ్రకల్చరల్ మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్యాల జైపాల్‌రెడ్డి తెలిపారు. జూబ్లి హిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్సాహ భరితమైన వాతావరణంలో పని చేస్తున్నారన్నారు. సమావేశంలో స్థానిక కార్పోరేటర్ సిఎన్ రెడ్డి, నాయకులు

# నిష్టతో నవరాత్రులు భక్తి శ్రద్ధలతో పూజించాం

- శాంతియుత వాతావరణంలో గణపయ్య నిమజ్జనం కానిద్దాం
- శ్రీ బాలాజీనగర్ సంక్షేమ సంఘం గణనాధుడి ప్రత్యేక పూజలో
- స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్






వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ బాలాజీనగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఘణనాధుడిని సోమవారం రాత్రి స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, కాలనీ కార్యదర్శి ముడపు సందీప్‌రెడ్డి సంజయ్‌కుమర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో సంజయ్ పాల్గొని నిష్టతో, భక్తి శ్రద్దలతో న్ ఎ్ ా ్ర త్ ు ల ు పూజించుకుంటున్న గణనాధుడి నిమజ్జనం కార్యక్రమం కూడా అంతే భక్తి శ్రద్దలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. శ్రీ బాలాజీనగర్ కాలనీ సంక్షేమ సంఘం వారు అత్యంత వైభవంగా స్వామి వారి నవరాత్రులు నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు, కాలనీ అధ్యక్షులు లచ్చిరెడ్డి, కార్యదర్శి ముడుపు సందీప్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## సచివాలయనగర్ కాలనీలో నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన బేబీ పాండ్‌ను పరిశీలించిన కార్పోరేటర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్‌లో వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన బేబీ పాండ్‌ను బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, జిహెచ్‌ఎమ్‌సి ఇంజనీరింగ్ విభాగం ఇఇ రమేష్ బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ ఈ బేబీ పాండ్‌ను మూడు అడుగుల లోపు ఉన్న విగ్రహాలను నిమజ్జనం చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టిపాండ్‌ను ఉత్సవ నిర్వాహకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సంబ ంధిత అధికారులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎమ్‌సి ఇంజనీరింగ్ విభాగం డిఇ దామోదర్‌రావు, ఏఈ కార్తీక్, శానిటేషన్ విభాగం ఎస్‌ఎస్ అజీమ్, కాలనీ అధ్యక్షులు సాంబశివరావు, కార్యదర్శి బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సూర్యనారాయణ, కల్చరల్ సెక్రటరీ హరీష్, ట్రెజరర్ రవికుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ శ్రీధర్‌కుమార్, కాలనీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో దివ్యకుమార్ వేమూరికి పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి దివ్య కుమార్ వేమూరి డాక్టరేట్ కు అర్హత సాధించారు. యాంటీవైరల్ డ్రగ్స్ లో మలినాలను గుర్తించడం, అంచనా వేయడం కోసం లిక్విడ్ క్రోమాటోగ్రఫీ పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గుండ్ల రాంబాబు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఐసీహెచ్ మార్గదర్శకాల ప్రకారం ధృవీకరించిన లిక్విడ్ క్రోమాటోగ్రఫీ పద్ధతులు ఎల్సీ–ఎంఎస్ విశ్లేషణ ద్వారా గుర్తించిన మలినాలతో పర్యావరణ ఒత్తిడి కారకాల వల్ల కలిగే క్షీణతను గుర్తించడానికి రూపొందించినట్టు తెలిపారు. ఔషధ పరిశ్రమలో ఔషధ నాణ్యత, భద్రత, సామర్థ్యాన్ని నిర్ధారించడంలో ఈ పని విలువైన సహకారాన్ని అందిస్తుందన్నారు. డాక్టర్ దివ్యకుమార్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దివంగత మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయనకు మల్కాజిగిరికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆనంద్ బాగ్ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హజరైన కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ దివంగత వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ని. మల్కాజిగిరి కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ డెలిగేట్ జీడి.శ్రీనివాస్ గౌడ్ వర్ధంతి కూడా కావడంతో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ ల అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, వినోద్ యాదవ్,యూసఫ్, సీనియర్ నాయ కులు చంద్రశేఖర్, గౌసుద్దీన్, కొండగౌడ్, మహిళా నాయకురాలు రోజారమణి, ఆశ మజియా,లక్ష్మీ, యూత్ కాంగ్రెస్ నాయకులు జీడి చరణ్ జిత్ గౌడ్, అజయ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన అవసరం: నందికంటి శ్రీధర్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన అవసరమని రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, బీఆ ర్ఎస్ నేత నందికంటి శ్రీధర్ అన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెస్ట్ వెంక టేశ్వర నగర్ లో జై భవాని అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల కొల్పిన గణేష్ మండపాన్ని ఆయన దర్శించుకుని గణనాధుని ఆశీస్సులు తీసుకున్నారు. ప్రత్యేక పూజకు హజరైన ఆయనను నిర్వాహకులు, కాలనీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత సూర్యప్రకాష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గా రాష్ట్ర నాయకులు ముత్యం వెంకన్న గౌడ్, రాంప్రదీప్,సాయి, దేవయ్య, మహేష్ తదితరులు హజరై స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు



## ఇండస్ టవర్స్ మిలియన్ల జీవితాలకు సాధికారత

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రపంచంలో అతిపెద్ద టెలికాం ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీలలో ఒకటైన ఇండస్ టవర్స్ లిమిటెడ్ 2025 ఆర్థిక సంవత్సరంలో తన ప్రతిష్ఠాత్మక సిఎస్ఆర్ కార్యక్రమాలు సాక్షం మరియు ప్రగతి ద్వారా 17.3 మిలియన్లకు పైగా జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేసింది. కలిసికట్టుగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని సంస్థ స్పష్టం చేసింది. కంపెనీ చేపట్టిన సామాజిక బాధ్యతా కార్యక్రమాలు డిజిటల్ ఇండియా, బేటీ బచావో–బేటీ పడావో, స్కిల్ ఇండియా వంటి జాతీయ ప్రాధాన్యతలతో అనుసంధానమై ఉండగా, ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు తోడ్పడుతున్నాయి."2030 నాటికి 150 మిలియన్ల మంది జీవితాలపై ప్రభావం చూపడమే మా లక్ష్యం. అణగారిన వర్గాల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి వారికి సాధికారత కల్పించడమే మా ప్రధాన ధ్యేయం" అని ఇండస్ టవర్స్ సిహెచ్ఆర్వో పుష్కర్ సింగ్ కటారియా తెలిపారు. డైవర్సిటీ, ఇంక్లూషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టిన కంపెనీ, బాలికలు–మహిళలకు అవసరమైన ఆరోగ్యం, పరిశుభ్రత, పారిశుద్ధ్య సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తోంది. అలాగే విద్య, నైపుణ్యాభివృద్ధి ద్వారా స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సహిస్తోంది. పర్యావరణ పరిరక్షణ, ఆర్‌అండ్‌డీ భాగస్వామ్యాల ద్వారా సృజనాత్మకతను ముందుకు తెస్తోంది.భారత ప్రభుత్వ డిజిటల్ ఇండియా మిషన్ కు అనుగుణంగా, డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించడంలోనూ ఇండస్ టవర్స్ ముందంజలో ఉంది. దేశంలోని ప్రతి మూలకు డిజిటల్ అవకాశాలను చేరవేయడమే కంపెనీ లక్ష్యం. ఇండస్ టవర్స్ గురించి: ఇండస్ టవర్స్ లిమిటెడ్ భారతదేశపు అతిపెద్ద పాసివ్ టెలికాం ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్. దేశంలోని 22 టెలికాం సర్కిళ్లలో 201,773 టవర్ల పోర్ట్‌ఫోలియో తో విస్తరించి, అన్ని ప్రధాన వైర్లెస్ టెలికాం సర్వీస్ ప్రొవైడర్లకు సేవలందిస్తోంది. కార్యకలాపాల నిర్వహణలో గ్రీన్ ఎనర్జీ ప్రయత్నాలు అవలంబిస్తూ, రంగంలో అగ్రగామిగా నిలుస్తోంది.

## తెలంగాణ స్టేట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణస్టేట్ తైక్వాండో సెకండ్ ఛాంపియన్‌షిప్ జరిగింది. నందం గణేష్, గడ్డం యాదగిరి, మోహన్‌రెడ్డి అతిథులుగా హాజరయ్యారు. ఆత్మర క్షణ,ఏకాగ్రత, శారీరక ధృఢత్వం కు తైక్వాండో దోహదపడుతుందని వక్తలు పేర్కొన్నారు. ఎదులాబాద్ డీఎస్ఆర్ గార్డెన్స్‌లో ఈ పోటీలు జరిగాయని ఈ వివరాలను చిక్కడపల్లిలో కేపీ హనుమంత రావు(ఆర్గనైజర్), సవేరా నాగరాజు, జీ.నాగరాజులతో పాటు ,వివిధ జిల్లాల కోచ్‌లు తెలిపారు.పోటీలు విజయవంతం అయ్యాయని హర్షం వ్యక్తం చేసారు.

IN THE COURT OF THE HON'BLE XXI st JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
O.S.No. 3272 OF 2025
BETWEEN:
Muramulla Venkataramana, S/o Late Sri Muramulla Prakash Rao, Gender : Male, Aged 45 years, Occ: business, R/o. H No. 8-3-676/1A/8, engineers colony, Near KK Towers, Yellareddy Guda, Hyderabad, Telangana State, India ...Plaintiff
A n d
1. All concerned.
2. The Tahsildar/Mandal Revenue Officer, Ameerpet Mandal, Hyderabad District. ...Defendants
To,
All concerned
Please take notice that the above plaintiffs herein has filed a suit for declaring the plaintiffs as legal heir of Late Muramulla Sarada Devi and who died at her residence on 15/06/2021 . Hence If anybody is having objections or any claims in the said matter, they should appear on the above said date 12-09-2025 at 10:30 am for your appearance and fail to appear before court on said date the matter will be decided according to the law.
///By order of the Hon'ble Court///
P N Praveen Kumar, B Mukesh Goud, M Gopal, G Srinivas Yadav & Associates Advocates
H No. 7-1-277/336-70/C Sanjeev Reddy Nagar Colony Hyderabad 500038
Cell No. 9848949008.

IN THE COURT OF THE HON'BLE XXI st JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
O.S.No. 3273 OF 2025
BETWEEN:
Muramulla Venkataramana, S/o Late Sri Muramulla Prakash Rao, Gender : Male, Aged 47 years, Occ: business, R/o. H No. 8-3-676/1A/8, engineers colony, Near KK Towers, Yellareddy Guda, Hyderabad, Telangana State, India ...Plaintiff
A n d
1. All concerned.
2. The Tahsildar/Mandal Revenue Officer, Ameerpet Mandal, Hyderabad District ...Defendants
To,
All concerned
Please take notice that the above plaintiffs herein has filed a suit for declaring the plaintiffs as legal heir of Late Muramulla prakash Rao and who died at her residence on 03/02/2025. Hence If anybody is having objections or any claims in the said matter, they should appear on the above said date 12-09-2025 at 10:30 am for your appearance and fail to appear before court on said date the matter will be decided according to the law.
///By order of the Hon'ble Court///
P N Praveen Kumar, B Mukesh Goud, M Gopal, G Srinivas Yadav & Associates Advocates
H No. 7-1-277/336-70/C Sanjeev Reddy Nagar Colony Hyderabad 500038
Cell No. 9848949008.

# తప్పుడు మద్యం పాలసీ జివో నెం. 87 రద్దు చేయండి

● బిసి గ్రూప్‌లోని 130 కులాలకు న్యాయం చేయాలి ● కులాల వారిగా వృత్తులు మొదటి రాజ్యాంగ సవరణ 1951 తొలగించబడింది ● ఎస్సీ, ఎస్టీ, బిసి లకు మద్యం టెండర్లలో నాన్ రిఫండ్ అమౌంట్ తగ్గించాలి ● ఎక్సైజ్ శాఖ మంత్రికి చెన్నోజు శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకుల వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:మద్యం టెండర్ల విషయంలో గత పాలకులు రూపొందించిన తప్పుడు మద్యం పాలసీ జివో 87ను రద్దు చేసి బిసి కులాలకు విద్యా, ఉద్యోగాలలో అమలు అవుతున్నట్లు ఎ,బి,సి,డి, ఇ గ్రూప్ ల వారిగా అన్ని కులాలకు నవంబర్ మాసంలో రాబోయే నూతన మద్యం టెండర్లకు ప్రాతినిధ్యం కల్పించాలని కార్పోరేటర్ విద్యా నియంత్రణ జెఏసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు, ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు తెలంగాణ సెక్రటేరియట్‌లో సోమవారం రాత్రి చెన్నోజు శ్రీనివాసులు, ప్రజా సంఘాల నాయకులు ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్సీ,ఎస్టీ, బిసి లకు మద్యం టెండర్లలో నాన్ రిఫండబుల్ అమౌంట్ తగ్గించాలని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 (4), 29 (2) ప్రకారం సామాజికంగా, విద్యా పరంగా వెనుకబడిన కులాల ఎస్సీ, ఎస్టీ, బిసిల అభివృద్ధి కోసం ప్రత్యేక నిబంధనలు అమలు చేయడానికి రాష్ట్రానికి ఈ క్లాజ్ ద్వారా అధికారం ఇవ్వబడిందని కాబట్టి మద్యం టెండర్లలో నాన్ రిఫండబుల్ అమౌంట్ తగ్గిస్తే ఆర్థిక సమానత్వాన్ని ప్రోత్సహించడంలో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ఆర్థిక అభివృద్ధికి సహాయ పడుతుందని, పై రెండు రెండు ప్రతిపాదనలను అనుకూలంగా పరిగణించి అమలు చయడానికి అవసరమైన చర్యలు త ఈసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా సమస్యను విన్న మంత్రి నాకు పవర్ లేదు అని చెప్పడం బాధ కలిగించిందని, ప్రజా పాలనలో మంత్రులకు పవర్ లేక పోవడం బాధాకరమని నిర్వహించే శాఖలో నిర్ణయ అధికారం లేని మంత్రులు ఈ తెలంగాణ సమాజానికి అవసరం లేదని, పవర్ లేని మంత్రులు రాజీనామా చేయాలని ఈ సందర్భంగా చెన్నోజు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ విషయంపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి తప్పుడు పాలసీ రద్దు చేసి రూల్ ఆఫ్ రిజర్వేషన్, బిసి కులాలకు న్యాయం చేయాలని అభ్యర్థిస్తామని, న్యాయం జరుగని పక్షంలో రాష్ట్ర గౌరవ ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని ఈ సందర్భంగా చెన్నోజు శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బి. వెంకటేశ్వర్లు, యోగేష్ యాదవ్, తెలంగాణ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పొట్ట పెంజర రమేష్, జాతీయ నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వలజాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువతలో ఆధ్యాత్మికత,సేవాభావం పెంపునకు గణేష్ ఉత్సవాలు దోహదం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాలు యువతలో ఆధ్యాత్మికత, సేవా భావాన్ని మరింత పెంపొందించుకోవడానికి దోహదం చేస్తాయని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మౌలాలి డివి జన్ సాయినాథపురం సమీపంలోని లక్ష్మీన గర్ కాలనీ ఫేస్2, 'వీర్ సావర్కర్ యూత్ అసో సియేషన్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి న వినాయక మండపాన్ని ఎమ్మెల్యే దర్శించు కున్నారు. స్వామి వారి పూజకు హాజరైన ఆయనను అసోసియేషన్ నాయకులు శాలు వాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో వీర్ సావర్కర్ యూత్ సభ్యులు బర్కల హరీష్ రెడ్డి, చిందం అజ య్, హర్ష, కిరణ్ గౌడ్,వగ్గు కార్తీక్,వగ్గు సాయితేజ, ధీర జ్, వెంకట్, మిట్టపల్లి రాకేష్ గౌడ్, నిఖిల్ గౌడ్, రాహుల్ గౌడ్, యశ్వంత్ గౌడ్, సాయి చరణ్, అవినాష్, శివ, అప్పాల జశ్వంత్, రోహిత్, సంతోష్, రాకేష్, సాయినాథ్, కాలనీ వాసులు వగ్గ మురళి కృష్ణ, వగ్గు చంద్రశేఖర్ రావు, ప్రతాప్ రెడ్డి, మిట్టపల్లి విజయ్ గౌడ్, కుమార స్వామి, శ్రీనివాస్ ఋషి, వర్మ, అప్పాల శ్రీని వాస్, జయకుమార్, రవి, దినకర్,హరిబాబు, కిరణ్, బాలాజీ, యాదగి రి, బీఆర్ఎస్ నాయ కులు భాగ్యానందరావు, హేమంత్ పటేల్, జోగు శ్రీనివాస్, దినేష్, మహేష్, కాలనీ మహి ళలు శ్రీదేవి, పద్మ, యాదలక్ష్మి, సరళ, మనీల, కవిత, పద్మ, సుమలత, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : హస్తినపురం డివిజన్ నందనవనం లో నివాస ఉంటున్న రమేష్ గత కొంతకాలంగా కీళ్లనొప్పులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారు. ఆర్థిక స్థితిగతులు సరిగ్గా లేకపోవడం వల్ల చికిత్స కోసం కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కలిశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిధి అండగా ఉంటుంది అని అన్నారు. కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త ఛాతిరి మధుసాగర్ పాల్గొన్నారు.

## పౌరాణిక నాటక కళా శిరోమణి 'చక్రాల లక్ష్మీకాంత శర్మ'!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :కళలకు వెలుగులద్దిన తపస్వి చక్రాల లక్ష్మీకాంత శర్మ అని ముఖ్యఅతిథి డి.ఎస్.వీ.శాస్త్రి అన్నారు. శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత దర్శకులు చక్రాల లక్ష్మీకాంత శర్మ రచించిన "శ్రీరామ సుగ్రీవమైత్రి"- పౌరాణిక నాటకాన్ని శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ 44 వ వార్షికోత్సవం సందర్భంగా త్యాగరాయగాన సభలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్రీయ విశ్వవిద్యాలయం నృత్యశాఖ గాయకులు డీఎస్‌వీ శాస్త్రి హాజరై చక్రాల లక్ష్మీకాంతశర్మకు జీవన సాఫల్యపురస్కారం.పౌరాణిక నాటక కళాశిరోమణి బిరుదు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. రచన , దర్శకత్వంలో నిబద్ధతతో కళాతపస్విగా రాణిస్తున్న చక్రాల వారి జీవితం సార్థకం అయ్యిందన్నారు.చిట్టా వెంకట శివ ప్రసాద్,ముదిగొండ విశ్వేశ్వర శర్మ జొన్నలగడ్డ జగన్మోహనరావు, మల్లాది భాస్కర్, అంబల్ల జనార్దన్, నేరెళ్ల మాల్యాద్రి, కళ్యాణశ్రీ, ఉమ్మడిసింగు రాఘవరావు(శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్), నాగచంద్ర, ,శేఖర్ తదితరులు ప్రసంగించారు. రఘుశ్రీతో పాటు నాగచంద్రశేఖర్, బి.రామమూర్తి కోకాభవాని వేదికను సమన్వయం చేసారు. శ్రీనివాస్.పరవేశం,కిషోర్ కువార్, దేవసేన,జీకే ఫణి, రత్నాకర్, తిరుమలబి ,భరద్వాజ్,జీయస్ కుమార్..నాటకంలో పాల్గొన్నారు.

## జలమండలిలో 22 మంది ఉద్యోగులు పదవీ విరమణ

**పదవి విరమణ పొందిన జలమండలి ఉద్యోగులకు ఆత్మీయ సత్కారం**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 22 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరిలో ఈ-ఎన్సీ %డ% డైరెక్టర్ ఆపరేషన్స్-2 వివిఎల్ ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్-1 అమరేందర్ రెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్ లు రాజేందర్, రామకృష్ణ, జీఎమ్ దామోదర్ రెడ్డి సహా.. పలు స్థాయుల్లో పనిచేసే ఉద్యోగులు ఉన్నారు. బోర్డులో వివిధ స్థాయుల్లో పని చేస్తూ రిటైర్ అయిన వీరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో నాణ్యమైన సమయం గడపాలని, జీవితం సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యుటీ వంటి తదితర ప్రయోజనాల్ని చెక్కు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, సీజీఎంలు, జీఎంలు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్.బి. నగర్ నియోజకవర్గం, లింగోజిగూడ డివిజన్ పరిధిలోని లిబర్టీ చౌరస్తా వద్ద జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ధర్పల్లి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకుడిని ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరని, ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీ రీయింబర్స్‌మెంట్, ?2 రూపాయలకు కిలో బియ్యం, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయా అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పురోహిత వైదిక రత్న బిరుదును అందుకున్న మర్తి తులసీ శివ భార్గవ శర్మ




రవీంద్ర భారతి , మేజర్ న్యూస్ : ఆదర్శ కళా నిలయం సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించిన భారతీయ శాస్త్రీయ నృత్య నీరా జనంలో భాగంగా మర్తి తులసీ శివ భార్గ వ శర్మకు పురోహిత వైదిక రత్న బిరుదును సరస్వతి ఉపాసకులు దేవజ్ఞ శర్మ చేతుల మీదుగా అందుకున్నట్లు మర్తి తులసీ శివ భార్గవ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో తాను చేస్తున్న సేవలను గుర్తించి ఆదర్శ కళా నిలయం సంస్థ బిరుదును అందజేయడం సంతోషంగా ఉందన్నారు. బిరుదు ద్వారా తనపై బాధ్యత మరింత పెరిగిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేస్తానని తెలిపారు. సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా బిరుదును అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు, జానపద గాయకుడు, షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్, నటుడు, రచయిత డా. చేరాల ప్రకాష్, సంస్థ అధ్యక్షురాలు చేరాల లలిత, ప్రముఖ వేద పండితులు కేవీఆర్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహాసభలు



### హాజరైన మిరియాల రాఘవరావు



చందానగర్,మేజర్ న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులను ఒకే వేదికపైకి తీసుకు వచ్చే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహాసభలు అమెరికాలోని వర్జీనియా లో ఉత్సాహంగా జరిగాయి. రెండు రోజుల పాటు భారీ ఎత్తున వీటిని నిర్వహిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు సినీ,రాజకీయ ప్రముఖులతో పాటు సెలబ్రిటీలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, మాజీ కేంద్ర మంత్రివర్యులు పల్లం రాజు, ఆస్కార్ అవార్డు గ్రహీత రచయిత చంద్రబోస్ ,గంగవ్వ, ప్రపంచ ప్రఖ్యాత మెజీషియన్ సామల వేణు, తెలంగాణ మున్నూరు కాపు అధ్యక్షుడు కొండ దేవయ్య , మిరియాల రాఘవరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. మహిళల కోసం ప్రత్యేకంగా అందాల పోటీలు, ముగ్గుల పోటీలతో పాటు సంగీత పోటీలు, చిన్నారుల కోసం మ్యాజిక్ షో నిర్వహించారు. అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాలు, ఇతర వివరాలతో పొందుపరిచిన సావనీర్ ను అతిథులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు, మహాసభల కన్వీనర్ రజనీకాంత్ సంఘని సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులందరినీ ఐక్యం చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. తెలుగువారు ఎక్కడ ఉన్నా ఐకమత్యంతో ఉండాలని కోరారు. వివిధ ప్రాంతాల సభ్యులను ఒకచోట చేర్చి సహకార స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యమన్నారు. మున్నూరు కాపు కుటుంబాలను అనుసంధానించి, వారి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం, ప్రోత్సహించడమే సంఘం ప్రధాన ఉద్దేశమని చెప్పుకొచ్చారు.

## భక్తులను ఆకట్టుకుంటున్న విఘ్నేశ్వరుడి ముందు గుంజీళ్లు తీసే అంశంతో మండపం



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : సాధారణంగా విఘ్నేశ్వరుడి ముందు భక్తులు విఘ్నేశ్వరుడి ముందు గుంజీళ్లు తీస్తుంటారు. కానీ అలా ఎందుకు తీస్తారో చాలా మందికి తెలియదు. ఆ విషయం తెలుసుకోవాలంటే రాంగోపాల్పేట్ డివిజన్లోని నల్లగుట్టలోని కాచీబౌలీకి రావల్సిందే. వినాయక చవితి వచ్చిందంటే వినాయక మండపాలను నెలకొల్పే నిర్వాహకులు అనేక రూపాలలో, అనేక కథాంశాలతో మండపాలను ఏర్పాటు చేస్తారు. నల్లగుట్ట కాచీబౌలీలో సాయినాథ్, దుర్గేష్ సింగ్ (లడ్డూ), లక్ష్మన్, మహేష్, హితేన్ సింగ్ జైజీత్ సింగ్ బాలు, చోటుల మిత్రబృందం హ్యాండ్ మేడ్ గణేష్ ఉత్సవ కమిటీ పేరిట ఈ సంవత్సరం తాము నెలకొల్పే వినాయక మండపం ప్రత్యేకంగా ఉండాలనే ఆలోచనతో ముందుకు కదిలారు. అనుకున్నదే తడవుగా అందరూ కలిసి వినాయకుని ముందు భక్తులు ఎందుకు గుంజీళ్లు తీస్తారో అనే కథాంశం తెలిపే విధంగా మండపాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విష్ణుమూర్తి గణనాదుడు, శివుడు, పార్వతుల ముందు గుంజిళ్ళు తీసే విధంగా విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఓ సారి విష్ణుమూర్తి ఆ మహాశివుడిని కలవడానికి కైలాసానికి వచ్చి తన ఆయుదాలైన శంకు, చక్ర గదలను ఓ పక్కన పెట్టి శివడతో మాటమంతిలో ఉండగా విఘ్నేశ్వరుడు ఆడుకుంటూ విష్ణుమూర్తి చక్రాన్ని మింగేసాడు. విషయం తెలియక విష్ణుమూర్తి తన చక్రం కనిపించక పోయేసరికి దానిని వెతుకసాగాడు. ఇది గమనించిన శివుడు ఇది గణనాదుని పని అని అతడిని నవ్విస్తే నీ చక్రం నీకు లభిస్తుందని విష్ణుమూర్తికి హితువు పలికాడు. దీనితో విష్ణుమూర్తి విఘ్నేశ్వరుడి ముందు గుంజీళ్లు తీయసాగాడు. ఇది చూసిన విఘ్నేశ్వడు పకపకా నవ్వడంతో తన కడుపులోని చక్రం వెంటనే బయటకు వచ్చింది. చక్రాన్ని తీసుకుని విష్ణుమూర్తి సంతోషంగా వైకుంతానికి పయనమయ్యాడు. నాటినుండి విఘ్నేశ్వరుడి ముందు గుంజిళ్లు తీస్తే తమ కోరికలు తీరుతాయనే ఆచారం మొదలయ్యింది.

నేటి తరాలకు హిందూ సాంప్రదాయలను పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో ....

వినాయకుడిని నెలకొ్పడమే కాక ఇలాంటి కాన్సెప్ట్ లతో హిందూ సాంప్రదాయాలను పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ తరహాలో ఏర్పాటు చేసాము. ఈ విగ్రహాల తయారికి గుజరాత్ నుండి 20 బ్యాగుల మట్టిని తెప్పించి, దాదాపు 5 నెలలు కష్టపడి స్వహస్తాలతో తయారు చేశాము, విగ్నేశ్వరుడికి, శివ పార్వతులకు, విష్ణుమూర్తికి అరకిలో, వెండికి బంగారు తాపడం చేసిన నగలను అలంకరించాము. ఈ నగలను ప్రత్యేకంగా ముంబయిలో తయారు చేయించాము. విఘ్నేశ్వరుడికి అరకిలో మినపప్పును అద్దడం జరిగింది. ఈ విగ్రహాన్ని నాగర్ కర్నూల్ జిల్లా సోమశిలాలో నిమజ్జనం చేస్తాము అని నిర్వాహకుడు సాయినాథ్ వివరించారు.

## గణనాధుడి ఆశీస్సులుంటే అన్నింటా విజయమే : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గణనాధుడి ఆశీస్సులుంటే అన్నింటా విజయం సిద్ధిస్తుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఆయన, మౌలాలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పా టు చేసిన 30 వినాయక మండపాలను దర్శించారు. ప్రత్యేక పూజలో పాల్గొని విఘ్నేశ్వరుడి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే ను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ నాయకులు భాగ్యానంద్ రావు, జేఏసీ వెంక న్న, దుంబాల సత్తయ్య, ఆదినారాయణ, జోగు శ్రీనివాస్, వంశీ ముదిరాజ్, మహేష్ గౌడ్, గౌలీకర్ దినేష్, నవాబ్, అజయ్ గౌడ్, మారెడ్డి రాజ శేఖర్ రెడ్డి, గాయత్రీనగర్ కాలనీ అధ్యక్షుడు కాంటేకార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు



## శ్రీ రామ సేన గణనాధుడిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ నాయకుడు సారంగపాణి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ నాయకుడు అంబాల రాజేశ్వర రావు శ్రీ రామసేన ఆధ్వర్యంలో మేడిబావి నందు నెలకొల్పిన గణనాథుని దర్శనం చేసుకున్న కేంద్ర మంత్రి గంగాపురం శ్రీ కిషన్ రెడ్డి, కంటెస్టెడ్ బీజేపీ ఎమ్మెల్యే జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, కనకట్ల హరి, మరియు శ్రీ రామ సేన సభ్యులు అనంతరం చిన్నపిల్లలకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## దివంగత వైఎస్ఆర్ ఆశయాల సాధనకు అంకితవుదాం : కాంగ్రెస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలుగు ఉమ్మడి రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధనకు అంకితవుదామని నేరేడ్ మెట్ కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. దివంగత వైఎస్సార్ వర్ధంతి పురస్కరించుకుని మంగళవారం నేరేడ్ మెట్ చౌరస్తాలో మహానేత చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సమకాలీన రాజకీయాలలో వైఎస్సార్ లేని లోటు తీరనిదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసిన వైఎస్సార్ తన హయంలో ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్ మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ తదితర అనేక సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఎస్ ఆర్ ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్, పి.చంద్రశేఖర్, పీసీసీ డెలిగేట్ ఆర్. చంద్రశే ఖర్, కుట్టి శ్రీను, జీవన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ప్రభ, సంతోష్, నర్సింగరావు, చెన్నారెడ్డి, అధ్యక్షులు రాజలింగం, వర్కింగ్ ప్రెసిడెం ట్ యాది, వైస్ ప్రెసిడెంట్ ప్రేంకుమార్, మోహన్, మహేష్, జనరల్ సెక్రటరీ ప్రవీణ్ జాన్సన్, రాజు, పాషా, శంకర్, రాజేష్, దేవేందర్, అజయ్, కృష్ణ,డానియల్, చార్లీ, సప్తగిరికాలనీ కృష్ణ, మనోజ్, మహిళా నాయకు రాళ్ళు సుధానాయుడు, సుధా, కోటేశ్వరి, విజయ లక్ష్మి, శ్రీలత, కవిత పాల్గొన్నారు.

## ఈ ఏడాది 3.24 లక్షల మట్టి విగ్రహాలు పంపిణీ

### -టీజీపీసీబీ సభ్య కార్యదర్శి జి.రవి



సనత్ నగర్,మేజర్ న్యూస్:ఈ ఏడాది వినాయక చవితి కోసం 3.24 లక్షల మట్టి విగ్రహాలను పంపిణీ చేశామని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) సభ్య కార్యదర్శి జి.రవి అన్నారు.సనత్ నగర్ లోని మండలి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన గణేశ్ నిమజ్జనోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా సభ్య కార్యదర్శి మాట్లాడుతూ పండుగ వేడుకలను పర్యావరణహితంగా జరుపుకునేందుకు ప్రతి ఏడాది మండలి ఆధ్వర్యంలో మట్టి గణపయ్య విగ్రహాలను పంపిణీ చేస్తున్నామన్నారు.తమ కార్యాలయంలో మండపం నుంచి పూజా సామాగ్రి వరకు ఎకో ఫ్రెండ్లీ వస్తువులనే వినియోగించామన్నారు.శాస్త్రోక్తంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం టీజీపీసీబీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది.మండలి సిబ్బంది,అధికారులు భక్తి శ్రద్ధలతో ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ ఉత్సవంలో టీజీపీసీబీ చీఫ్ ఇంజనీర్ బి.రఘు,జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్ (జెసిఇఎస్) నాగేశ్వరరావు,సీనియర్ సోషల్ సైంటిస్ట్ ప్రసన్నకుమార్,ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ప్రెసిడెంట్ సి.మధుగౌడ్,జనరల్ సెక్రటరీ ఆర్.నవీన్ కుమార్,వివేకానంద మూర్తి, స్వామి,వెంకట్ రావు,ఉబేద్,సునీల్ సింగ్,రాజా రమేష్,విజయ్ కుమార్,లక్ష్మీకాంత్, కిశోర్ తదితరులున్నారు.

## ఘనంగా పుట్టిన రోజు వేడుకలు



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్ పేట మాజీ కార్పొరేటర్ శేషుకుమారి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సంద ర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష్యుడు హన్మంతరావు,ప్రధాన కార్యదర్శి సంతోష్ మణికుమార్,కూతురు నర్సింహ,బలరాం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
3 సెప్టెంబర్ 2025

# 732 పెండింగ్ ఫార్మసీ ఆఫీసర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు(ఎం.హెచ్.ఎస్.ఆర్.బి) లో ఉన్న పెండింగ్ 732 ఫార్మసీ ఆఫీసర్స్ పోస్ట్ ల భర్తీకి నియామక ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రా ష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్, అసోసియేట్ ప్రెసిడెంట్ జె .అశోక్ లు కోరారు. ఈ మేరకు మంగళవారం ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలపై వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డా. సర్వే సంగీత, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్, మెడికల్ హెల్త్ సర్వీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఇన్చార్జ్ ఏ డి చంద్రశేఖర్, అడిషనల్ డైరెక్టర్ శశి శ్రీ లకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మెడికల్ హెల్త్ సర్వీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ లో పెండింగ్ లో ఉన్న ఫార్మసీ ఆఫీసర్ల పోస్టులు ఫైనల్ లిస్ట్ ను వెంటనే విడుదల చేసి నియామకాలు జరపాలని డిమాండ్ చేశారు. 104 సర్వీస్ లో పనిచేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ లకు కంటిన్యూషన్ ఇచ్చి, పెండింగ్లో ఉన్న ఐదు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని కోరారు. ప్రతి పీహెచ్సీలలో ముగ్గురు ఫార్మసీ ఆఫీసర్స్ నియామకం, పల్లె, బస్తీ దవాఖానాలు ఫార్మసీ ఆఫీసర్ల పోస్టులు నియమించాలనీ కోరారు.టీబవివీపీ లో పనిచేస్తున్న వారికి ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని తెలిపారు. జీవో నెంబర్ 71 టీవీ విపి ఉద్యోగులకు కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగం స్టేట్ లీగల్ సెల్ అడ్వైజర్ అండ్ శ్యాంసుందర్ , స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కి శరత్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ కోశాధికారి ఎం యాదయ్య, ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ప్రకాష్ రావు, పద్మజ, నారాయణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, జంగయ్య ,ఆనంద్ కుమార్ ,అలేఖ్య, రాధిక, వందన ,ఎలిజిబెత్ ,భానుప్రియ తదితరులు పాల్గొన్నారు

# నీటి వృధాకు అడ్డుకట్ట వేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విట్టల్ వాడి బస్తీలో నారాయణ కాలేజ్ లెజెండ్ అపార్ట్మెంట్ వద్ద లీక్ అవుతున్న నీటిని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామన్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ సూచన మేరకు జలమండలి డీజీఎం కృష్ణ ఇతర అధికారులతో ఘటనా స్థలానికి వెళ్లి సమస్య తీవ్రతను వారికి వివరించారు. నీటి వృధాతోపాటు నారాయణ కాలేజ్ మురుగునీటి సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. లీక్ అవుతున్న నీటి కోసం ప్రత్యేక పైపులైను ఏర్పాటు చేసేందుకు కావలసిన అంచనాలను సిద్ధం చేయాలని ఆయన సూచించారు. వెంటనే ఈ సమస్యల పరిష్కారానికి సహకరించి బస్తీవాసులకు అండగా నిలవాలని జలమండలి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ఇనోర్బిట్ మాల్‌లో క్రాస్‌వర్డ్ బుకథాన్, ఓనమ్ వేడుకలు

మాదాపూర్ మెజర్ న్యూస్ : సైబరాబాద్‌లోని ఇనోర్బిట్ మాల్ ఈ సీజన్ లో వరుస శక్తివంతమైన కార్యక్రమాలతో సందర్శకులను అలరించడానికి సిద్ధమైంది. మాల్ ప్రతినిధులు వెల్లడించిన వివరాల ప్రకారం, సెప్టెంబర్ 7 వరకు క్రాస్వర్డ్ సహకారంతో క్రాస్వర్డ్ బుకథాన్ కొనసాగనుంది. లక్షల సంఖ్యలో శీర్షికలతో పాటు విభిన్న శైలులు, ఆకర్షణీయమైన డిస్కౌంట్లు అందుబాటులో ఉండటంతో అన్ని వయసుల పుస్తకప్రియులకు ఇది ఒక ప్రత్యేక వేదిక కానుంది.ఇదే సమయంలో పండుగ ఉల్లాసానికి జోడిస్తూ, సెప్టెంబర్ 6, 7 తేదీల్లో ఓనమ్ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా చెండా మేళం యొక్క లయబద్ధమైన ఢమరుకాలు, మోహినియట్టం నృత్యం, కథకళి ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి. కేరళ సంప్రదాయ వాతావరణాన్ని ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనలు, పండుగ అలంకరణలు, సంగీతం మాల్ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చనున్నాయి.అలాగే, సృజనాత్మక రూపకల్పనతో హస్తకళను మిళితం చేసే




ప్రీమియం డైమండ్ బ్రాండ్ ఆకేరా కొత్తగా మాల్‌లో అడుగుపెట్టింది. దీతో షాపింగ్, లైఫ్ స్టైల్ అనుభవాలు మరింత రుచికరంగా మారనున్నాయని మాల్ అధికారులు తెలిపారు. ఈ బుకథాన్, ఓనమ్ వేడుకలు, కొత్త స్టోర్ల ఆవిష్కరణలతో ఇనోర్బిట్ మాల్ సైబరాబాద్ షాపింగ్, వినోదం, పండుగల కోసం వన్ స్టాప్ గమ్యస్థానంగా నిలుస్తుందని వారు తెలిపారు.

# కాలనీల అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తేలేదు

**కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి**






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. కాలనీలలో ప్రజలకు అవసరమైన కనీస సదుపాయాలు కల్పనకు తాను ప్రాధా న్యతనిస్తానని ఆమె తెలిపారు. మంగళవా రం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఆనంద్ బాగ్ కాలనీలో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసినందుకుగాను, ఆ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలుపుతూ, స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మితో పాటుగా, మల్కాజిగిరి సర్కిల్ డీఈ లౌక్య, ఏఈ నవీన్, సూపర్ వైజ ర్లు వెంకటేష్, సాగర్ లను పూల మాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఈస్ట్ ఆనంద్ బాగ్ కాలనీ వెల్ఫేర్ అసోసియే షన్ సభ్యులు మాట్లాడు తూ తమ కాలనీలో ఎన్నో ఏళ్లుగా వరద, డ్రైనేజీ సమస్యలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. కాలనీలోని సమస్యలను ఈ మధ్యనే తాము, కార్పొరే టర్ రాజ్యలక్ష్మి దృష్టికి తీసుకుని వెళ్ళగా ఆమె స్పందించి వరద నీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం బాక్స్ డ్రైనేజీ నిర్మించటం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే తమ కాలనీలోని పార్క్ లో అభివృద్ధి పను లు కూడా కార్పొరేటర్ పూర్తి చేశారని తెలిపా రు. మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేసిన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మికి, సహ కరించిన మల్కాజిగిరి సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులకు, కాలనీ అసోసియేషన్ సభ్య లు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధి విషయంలో తాను ఎట్టి పరిస్థితు ల్లో రాజీపడే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకుని వస్తే తప్పకుండా పరిష్కరిస్తానని కార్పోరేటర్ రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఈస్ట్ ఆనంద్ బాగ్ కాలనీ అధ్యక్షు రాలు షేక్ ముంతిజామ్, ఉపాధ్యక్షుడు ఎస్. నర్సింగ్ రావు,ప్రధాన కార్యదర్శి ఎస్ వీ ఎస్ సుబ్రహ్మణ్యం,జాయింట్ సెక్రటరీ పి.రవి కుమార్, అడిషనల్ జాయింట్ సెక్రటరీ జై కు మార్, రామకృష్ణ, కోశాధికారి జి.తులసీ, ఎగ్జి క్యూటివ్ మెంబర్స్ తస్నీమ్ ఖాన్, బిందు, ఎం.సౌజన్య, నజీర్ అహ్మద్,సయ్యద్ ఫిరోజు ద్దీన్, హనీఫ్ చిరంగి, హసన్ అహ్మద్ పాషా, బిజెపి నాయకులు ఓం ప్రకాష్, జ్యోతిర్మయి, సాయిసురేష్, జగదీష్ చారీ, గోపాల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్ లో గణపయ్యకు ఘనమైన పూజలు





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గణేష్ నవరాత్రులు హిమాయత్ నగర్ డివిజన్లో వాడవాడల ఘనంగా జరుగుతున్నాయి. ఉండ్రాళ్ల గణపయ్యకు భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ మండప కమిటీల ఆహ్వానం మేరకు వివిధ బస్తీల్లో ఉన్న గణపయ్యను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహాల వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి, తన చేతుల మీదుగా భక్తులకు, ప్రజలకు వడ్డించారు. భక్తులు, మండప కమిటీలు ఈ సందర్భంగా కార్పొరేటర్ ను సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్పొరేటర్ అందరినీ పేరుపేరునా పలకరిస్తూ గణపతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కోరారు. మండపాల వద్ద ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి విద్యుత్, తాగునీరు, డ్రైనేజ్, పారిశుద్ధ్య లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ వేడుకలు ఘనంగా ముగిసేలా సహకరించాలని కోరారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో నిమజ్జనం వేడుకలను నిర్వహించి నగరానికి ఆదర్శంగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. వసతుల కల్పనలో ఫిర్యాదులుంటే తనను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు, డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహాగణపతి లడ్డూను కైవసం చేసుకున్న ఆలయ ధర్మకర్త ఎనుముల

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :గణపతి నవరాత్రి వేడుకలలో పూజలందుకుంటూ శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన ప్రాంగణంలోని వినాయక స్వామి వారి వద్ద యున్న (2) లడ్డూల వేలం ప్రక్రియ మంగళవారం ఆలయ కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య పాలక మండలి ఆధ్వర్యంలో నిర్వహించార. వినాయకుని లడ్డూను ఆలయ్ అధర్మకర్త అయిన ఎనుముల రవీందర్ రెడ్డి రూ.2,80,000/- దక్కించుకున్నారు. మూల విరాట్టు వినాయక స్వామి వారి లడ్డూను బూడిద ప్రభాకర్ రెడ్డి రూ.1,76,000/ కైవసం చేసుకున్నారు.బహిరంగ వేలములో స్వామి వారి లడ్డూలను పొందిన వారికి ఆలయ కార్యనివహణాధికారి, పాలక మండలి చైర్మన్ సన్మానించి, పండుతుల ఆశీర్వచనము అందచేసినారు. కార్యక్రమములో ఈదులకంటి సత్యనారాయణ, ధర్మకర్తలు కొండ్ర సంతోష్ కుమార్, దిండు ప్రవీణ్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, నారాయణ్ దుర్గా రెడ్డి, ఎనుముల రవీందర్ రెడ్డి,



బండిగారి శ్రీనివస్ గౌడ్, సింగంశెట్టి శ్రీనివాస్, కుకునూరి గోపాల్ రెడ్డి , కె. కవిత, యం. రాజేశ్వరి, అలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# పలు డివిజన్‌లలో ఘనంగా నందికంటి శ్రీధర్ జన్మదిన వేడుకలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ సీని యర్ నేత నందికంటి శ్రీధర్ జన్మదిన వేడుక మల్కాజిగిరిలో ఘనంగా జరిగాయి. బీఆ ర్ఎస్ సీని యర్ నాయకుడు వాసగోని శ్రీని వాస్ గౌడ్ అధ్వర్యంలో మల్కాజిగిరి, సఫిల్ గూడ చౌరస్తా, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లలో కేక్ కటింగ్ చేసి నందికంటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మల్కా జిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన పండ్లు పంపిణీ చేశారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లో ఐసిఐ సిఐ బ్యాంక్ వద్ద ఆయన కేక్ కటిం గ్ చేసి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకు లు మాట్లాడుతూ, పిలిస్తే పలికే నేతగా, అను నిత్యం మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజల కు, కార్యకర్తలకు నందికంటి శ్రీధర్ అందుబా టులో ఉంటారన్నారు. జన హృదయ నేత శ్రీధర్ అన్న పుట్టినరోజు తమందరికి ఓ పండుగ రోజు అన్నారు. అష్టైశ్వర్యాలతో ఆయన ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఇలాంటి మరెన్నో జన్మదిన వేడు కలు ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటు న్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొంది, ప్రజలకు తన సేవలందించాలని వారు ఆకాంక్షించా రు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగే ష్,బద్దం పరుశురాంరెడ్డి, జేఏసీ వెంకన్న,ఎండీ అలీ, సూర్య ప్రకాష్, మండలి చిన్నాయాద వ్, బైరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై సిబిఐ అక్రమ కేసును ఖండిస్తూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ధర్నా

ఉప్పల్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ అంటేనే మోసం ఇలాంటి అసమర్ధ పాలనలో కాళేశ్వరంపైన కుట్ర చేస్తోంది.కాళేశ్వరం అంటే 3 బ్యారేజ్‌లు,15 రిజర్వాయర్లు, 21పంప్ హౌస్‌లు, 203 కిలోమీటర్ల సొరంగం,1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్141ల స్టోరేజ్, ఇంత పెద్ద ప్రాజెక్టులో ఒక్క బ్యారేజీలోని 3పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్ట్ పోయినట్టా.? రాష్ట్రంలో మిషన్ భగీరథ నీళ్ళు ఎక్కడివి.? కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డనే కాదు అది అందులో ఒక భాగం. కాళేశ్వరం పైన కాలయాపన చేసి మొత్తం గోదావరి జలాలను ఆంధ్రకి తీసుకెళ్లే కుట్ర జరుగుతుంది. కాళేశ్వరాన్ని సిబిఐకి అప్పజెప్పడం అంటే ఈ ప్రాజెక్టును ఎండబెట్టడమే అక్కడేమో రాహుల్ గాంధీ సీబీఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే – ఇక్కడేమో రేవంత్ రెడ్డి సిబిఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అనేది ఒక పెద్ద నాటక వ్యవహారం జరుగుతుంది.కాళేశ్వరం మొత్తం 94 వేల కోట్ల ఖర్చు అయితే ఒక లక్ష కోట్లు అవినీతి అనడానికి సిగ్గుండాలి.! మేడిగడ్డకు సుమారుగా 150 నుండి 200 కోట్ల రిపేరు ఖర్చు అవుతుంది అది కూడా మేడిగడ్డ నిర్మించిన కంపెనీనే భరిస్తుందని చెప్పినా ఎందుకు రిపేరు చేయటం లేదు.?అసెంబ్లీలో మేము అడిగిన ఏ ఒక్క ప్రశ్నకు అయినా సరిగ్గా సమాధానం చెప్పలేక సి.బి.ఐకి అప్పచెప్పారు.ఘోష్ కమిషన్ కూడా చెప్పింది రిపేర్ చేయాలఒక్క బ్యారేజ్ రిపేరు చేస్తే మిగతా ప్రాజెక్టు అంత ఓకే అని కదా అర్థం. తెలంగాణ




తెచ్చుకుందే నీళ్ల కోసం..ఇప్పుడు అదే నీళ్ళు ఆంధ్రాకి తరలుస్తూ మనం గోసపడే రోజులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తుంది.నాడు కేసిఆర్ రైతులకు యూరియా బస్తాలు ఇస్తే నేడు రేవంత్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు బస్తాలు మోసుకుపోతుండుఅని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ డివిజన్‌లో గణనాథులను దర్శించుకున్న కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ కాలనీ,సత్య ఎన్క్లేవ్ ,అన్నపూర్ణ ఎన్క్లేవ్,శంకర్ నగర్,వేమన కాలనీలలో కాలనీ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో మంగళవారం డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ గణనాథుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాధుని వేడుకునట్టు తెలిపారు.

## వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వినాయక చవితి పండుగను పురష్కరించుకుని వీధి వీధిన కొలువుతీరిన గణనాథులు భక్తులతో పూజలు అందుకుంటున్నారు. కొన్ని వినాయకవిగ్రహాల వద్ద మధ్యాహ్న సమయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ కాలనీలలో వినాయకుని మండపాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం 191 ఎన్టీఆర్ నగర్ లోని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, కాలప్ప, శివప్ప, రవి, శివ, చిన్న, అరుణ్, సంతోష్, శివకాశి, చరణ్, శివమణి, రాజు, ఉమా, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉద్యోగి అదృశ్యం



అమీర్ పేట,మేజర్ న్యూస్: ఓ ప్రైవేటు ఉద్యోగి అదృశ్యమైన సంఘటన ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది.ఎస్ఐ సుధీర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జి.ప్రదీప్ (43) అనే ప్రైవేటు ఉద్యోగి ఎర్రగడ్డలోని వాసవి బృందావనంలో నివాసం ఉంటున్నారు.అగస్టు 21న తన బంధువు శ్రీరామ్ ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్ళాడు.ఎంతకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వీలైన మార్గాల్లో అతని ఆచూకీ కోసం వాకాబు చేశారు.అయినప్పటికీ లాభం లేకపోవడంతో ఎస్ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెల్లడించారు.

## కుల్సుంపురా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రికెట్ ప్రాక్టీస్ పీచ్‌లో క్రికెట్ ఆడుతున్న కమీషనర్ సి.వి. ఆనంద్



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్: కుల్సుంపురా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన క్రికెట్ ప్రాక్టీస్ పిచ్‌ను సోమవారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ లాంఛనంగా ప్రారంభించి, స్వయంగా పీచ్‌లోనే క్రికెట్‌ను ఆడి,అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. జి. చంద్రమోహన్, ఎస్.బి. డి.సి.పి. కె. అపూర్వరావు, అదనపు డి.సి.పి. ఇక్బాల్ సిద్దిఖీ, ,ఏ.సి.పి.లు సయ్యద్ ఫయాజ్ ,కిషన్‌కుమార్,సుదర్శన్‌రావు,కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్లు కొరని సునీల్‌తొపాటు పలువురు ఎస్.ఐ.లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధి గణనాయక మండపం పూజా కార్యక్రమంలో చిలకలగూడా సీఐ అనుదీప్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బ్రాహ్మణ బస్తీ శ్రీసిద్ధి గణనాయక మండపం డీఎస్ఆర్ సందీప్ రాజ్ స్టేట్ సెక్రెటరీ టిపిసిసి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ, అన్నప్రసాద కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిలకలగూడా సీఐ అనుదీప్ విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మూషికా ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి పూజలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా మూషిక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి లో భాగంగా ఘనంగా గణపతికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానికులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జేటీఓ ఓపెన్ యూనివ ర్సిటీ రిజిస్ట్రార్‌గా డా.కే.రూపేష్ బాబు!!



ముషీరాబాద్,మేజర్ న్యూస్ :జీవా థియోలాంజికల్ ఓపెన్ యూనివర్సిటీ,చెన్నై( జీవా ఎడ్యు కేషనల్ రీసెర్చ్ ఛారి టబుల్ ఫౌండేషన్) కు అనుబంధం)కు రిజిస్ట్రార్‌గా డా.కండ్లగుంటి రూపేష్‌బాబు(తాడే పల్లి). ఈ పదవి మూడేళ్ళపాటు ఉంటుం దని జేటీఓ–వీసీ ఎం. ఝాన్సీరాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పరి శ్రమలు అభివృద్ధి సాధికారత సంస్థ వైస్‌ప్రెసిడెంట్‌గా డా.రూపేష్ బాబు బాధ్యతలు నిర్వహిస్తున్నారు .రిజిస్ట్రార్ పదవి ఏపీలో యువత కు విద్యాభివృద్ధికి, వృత్తినైపుణ్యానికి దోహదపడగలదని డా.రూపేష్ హర్షం వ్యక్తం చేసారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినులకు సెల్ఫ్‌డిఫెన్స్‌లో శిక్షణ ఇస్తున్నామన్నారు.తాను చేస్తున్న సామాజిక సేవలను విద్యాసేవలను గుర్తించి తనకు రిజిస్ట్రార్‌గా అవకాశం కల్పించడం పట్ల రూపేష్ ఆనందం వ్యక్తం చేసారు.

# కుంకుమార్చన.. !



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఓ మై ఫ్రెండ్ గణేష్ యూత్ అసోసియేషన్ అశోక్ నగర్ స్ట్రీట్ నెంబర్ 10 లో జరిగిన కుంకుమ అర్చన ఆర్గనైజర్ తొడుపు నూరి రవీందర్ గుప్తా వేణు రోహిత్ మహేష్ సాయి ప్రణీత్ సాయిరాం సమీర్ షణ్ముఖ మహేష్ మోని మొదలగు వారు పూజలో పాల్గొనడం జరిగింది.

# పలు సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో నిల్చిన మహానేత వైఎస్ఆర్

## కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు పావల వడ్డీ ఋణాలు, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ల పెంపు, పేదలకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను ప్రవేశపెట్టి పేదల గుండెల్లో వై.ఎస్.ఆర్ నిలిచారాని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలతో కలిసి దివంగత మాజీ ముఖ్యమంత్రి, సంక్షేమప్రధాత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు కాలినడకన బయలుదేరి ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పేదల సంక్షేమ పథకాల పితామహుడు, రైతు భాంధువుడు, అపర భగీరథుడు, ఆరోగ్యశ్రీ ప్రధాత, వైఎస్ఆర్ అని కొనియాడారు. పేద ప్రజల గుండెల్లో చిరుస్థాయిగా నిలిచిపోయే గొప్ప నాయకుడు వైఎస్ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, ఎక్స్ కౌన్సిలర్ జయరాం, ఎక్స్ కౌన్సిలర్ రంగారావు, సిహెచ్ బుచ్చిరెడ్డి, బి శివకుమార్ గౌడ్, కూన రాఘవేంద్ర గౌడ్, రషీద్ బేగ్, చాంద్ పాషా, పెంటయ్య ముదిరాజ్, చౌడా శ్రీనివాస్, బాలప్ప, టిల్లు, పవన్ గుప్తా, షాకీర్, మధుసూదన్, కే శంకర్, గుబ్బల రమణ, మల్లం శీను, తోకల శ్రీను, రంగనాథ్, ఎల్లయ్య, అరుణ్ కుమార్, బిల్లా, పిల్లి ఆంజనేయులు, మురళి, దినేష్, తౌఫిక్, గోపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, లింగం యాదవ్, డాన్ శీను, అలివేలు, పూలమ్మ, శ్యామల, అరుణ, కిషో రి, కృష్ణ గౌడ్, మక్బుల్ బాయ్, వాణి, రఘు యాదవ్, జాంగిర్, గౌరిశెట్టి శివ, మురళి గౌడ్, రజాక్, రమేష్ గౌడ్, లక్ష్మణ్, వెంకట్, పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, యువజన పార్టీ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ-చిన్న-మధ్యతరహా ఉత్పత్తిదారులకు డిజిటల్ మార్కెటింగ్-ఈ-కామర్స్‌పై అవగాహన కల్పిస్తాం

## -హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని సూక్ష్మ,చిన్న,మధ్య తరహా ఉత్పత్తిదారులకు డిజిటల్ మార్కెటింగ్, ఈ-కామర్స్‌పై ప్రత్యేకంగా ఆన్‌లైన్‌పై అవగాహన కల్పిస్తామని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. ఈనెల 19వ ఏదిన మధ్యాహ్నం 2.00 గంటలకు జిల్లా కలెక్టరేట్‌నందు పరిశ్రమల శాఖాధికారులు,కమర్షియల్ టాక్స్ అధికారులు,బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌ద్వారా విక్రయ విధానంపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె చెప్పారు. ఉత్పత్తిదారులు వారి వారి ఉత్పత్తులను జిఈఎం పోర్టల్ ,అమెజాన్, ఫ్లిప్‌కార్ట్,ఓయన్‌డిసి,మీషోద్వారా విక్రయించేందుకు ఈ సదస్సుద్వావరా విక్రయించేందుకు ఈ సదస్సుద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జి.ఎస్.టి. రిజిస్ట్రేషన్‌లేని ఉత్పత్తిదారులకుకూడా రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి కలిగిన ఉత్పత్తిదారులు జిల్లా పరిశ్రమల కేంద్రంలో ఈనెల 10వ తేదిలోగా ప్యాన్,ఆధార్ కార్డు,బ్యాంకు ఖాతా,జి.ఎస్.టి.,ఉధ్యమ్ రిజిస్ట్రేషన్ వివరాల జిరాక్స్ కాపీలతో రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకోసం ఫోన్ 7032845896,8125640242అనే నెంబర్లను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి జారీ చేసిన ఓ ప్రకటనలో తెలిపారు.

# గణనాథులను దర్శించుకున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోకవర్గంలోని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ ,తార నగర్, తుల్జా భవాని దేవాలయంలో,హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని గంగారం, రామకృష్ణ నగర్, సాయి కృప అపార్ట్మెంట్ ,సాయి నగర్ కాలనీలలో,మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్, కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ,చందానగర్ డివిజన్ లలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో గణనాథులను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మంగళవారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,మారబోయిన రాజు యాదవ్ లతో కలిసి గణనాథులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గణనాథుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాధుని వేడుకునట్టు తెలిపారు.



అనంతరం అన్నదాన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు ,భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక (1)కోటి 84 లక్షల రూపాయలతో

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల



ఉప్పల్, మేజర్‌న్యూస్:చిల్కానగర్ డివిజన్‌లోని పలు కాలనీలో బస్తీల్లో సుమారు 1 కోటి 84 లక్షల రూపాయలతో సీవరేజ్, స్టార్మ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్‌లోప్రణాళిక బద్ధంగా దశలవారీగా అభివృద్ధి పనులను చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే మాధవరం



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని పలు గణేష్ మండపాలను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కూకట్పల్లి ఏమ్మెల్యే మాధవరం క్రిష్ణ రావులు కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. అనంతరం గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా వేడుకల్లో పాల్గొనాలని ఎమ్మెల్సీని ఆహ్వానించారు.

# టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగాబౌలిలో ఆవుట్ పోస్టును ప్రారంభించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆ ఆనంద్ సోమవారం టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగాబౌలిలో నూతన ఆవుట్ పోస్టు కేంద్రాన్ని స్థానిక సంఘ సేవకుడు మహ్మద్ రఫీఖ్‌తోకల్సి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ సేవకుడు మహ్మద్ రఫీఖ్‌ను, నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా ఆయనను అభినందించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్,స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. కె. అపూర్వరావు,ట్రాఫిక్ డి.సి.పి. ఆర్. వేంకటేశ్వర్లు,డి.సి.పి. ఎం.ఏ. బారి,అదనపు డి.సి.పి. ఇక్బాల్ సిద్దిఖీతోపాటు పలువురు డివిజన్ల ఏ.సి.పి.లు, ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,తదితరులు పాల్గొన్నారు.

సూర్య

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషన్ సెక్షన్‌లో
పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఓటరు ముసాయిదా జాబితా ప్రచురణ

## జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 3,92,669

- సెప్టెంబర్ 17 వరకు అభ్యంతరాల స్వీకరణ
- మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం.
- సెప్టెంబర్ 25 వరకు ఫిర్యాదులు, అర్జీల పరిష్కారం
- 2025, సెప్టెంబర్ 30 న తుది జాబితా విడుదల

**ముసాయిదా వివరాలు**

లొకేషన్ లు 139
పోలింగ్ స్టేషన్లు 407
పురుష ఓటర్లు 2,04,288
మహిళలు 1,88,356
ఇతరులు 25
మొత్తం ఓటర్లు 3,92,669




హైదరాబాద్, సెప్టెంబర్ 2, 2025: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది .అందులో భాగంగా భారత ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ముసాయిదా ఓటర్ల జాబితాను మంగళవారం ప్రచురించింది. ముసాయిదా ఓటర్ల జాబితాను నియోజకవర్గం లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మంగళవారం ప్రచురించారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొత్త ఓటర్ల నమోదుతో పాటు జాబితాలో మార్పులు, చేర్పులు చేపట్టేందుకు వీలుగా మంగళవారం ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించగా, 2025, సెప్టెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నారు.ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో 407 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఉన్నట్లు ప్రకటించారు.వీరిలో పురుష ఓటర్లు 2,04,288 మంది కాగా, మహిళల ఓటర్లు 1,88,356 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు.సెప్టెంబర్ 17 వరకు అభ్యంతరాల స్వీకరణజూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందినడ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితా కాపీని సంబంధిత %జు=ా% కార్యాలయంలో , పోలింగ్ స్టేషన్ లలో కార్యాలయ సమయాల్లో అందుబాటులో ఉంచారు. ఓటర్లు తమ పేర్లను ధృవీకరించుకోవడానికి వీలుగా %జుజూ% వెబ్‌సైట్ %ఒ౩ఒ.ఎశీవత్రీఖ౫-ఘ్రుఖు.అఆ౨.అఆ%లో కూడా అప్‌లోడ్ చేయబడింది. %జుజు×% వెబ్‌సైట్ ష్ట్రజూ://జశీ-వతీం.వఎఱ.న్రశీజ.అఆ% లేదా %జుజూ% వెబ్‌సైట్ %ఒ౩ఒ.ఎశీవత్రీఖ౫ఘ్రుఖు.అఆ౨.అఆ% లో అందుబాటులో ఉన్న ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవాలి. అభ్యంతరాలు ఏవైనా ఉంటే, ఫారం-6, ఫారం-7 ,ఫారం-8లో సమర్పించాలి.కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితాపై సెప్టెంబర్ 2 వ తేదీ నుండిసెప్టెంబర్ 17 వరకు తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు.2025, జులై ఒకటో తేదీ నాటికి 18వ ఏళ్ల వయస్సు నిండిన వారందరూ సెప్టెంబర్ 17 వ తేదీ లోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో సైతం ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. అంతే కాకుండా ముసాయిదా ఓటర్ల జాబితాలో తప్పుల సవరణ, మార్పులు, చేర్పులు, మృతుల పేర్ల తొలగింపు, పోలింగ్ కేంద్రాలు, నియోజకవర్గాల మార్పు చేసుకోవాలనుకునే వారు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇస్తున్నారు. సెప్టెంబర్ 25 వరకు ఫిర్యాదులు, అర్జీల పరిష్కారించి,సెప్టెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నారు.ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ప్రకటనలో వివరాలను వెల్లడించారు.

## హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (హెచ్ఎంఏ) ఆధ్వర్యంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఈడీపీ) హైదరాబాద్‌లోని లండన్ మేనేజ్‌మెంట్ అకాడమీలో ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరిగే ఈ శిక్షణ శిబిరం విద్యార్థుల్లో వ్యవస్థాపక భావన, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించడం, ఉద్యోగార్థుల నుండి భవిష్యత్ ఉద్యోగదాతలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా హెచ్ఎంఏ స్టూడెంట్ చాప్టర్ ప్రారంభం, ప్రమాణ స్వీకారోత్సవం కూడా జరిగింది. ఈడీపీ ద్వారా విద్యార్థులు పరిశ్రమ ప్రముఖులతో ప్రత్యక్ష పరస్పర చర్చలు జరుపుకునే అవకాశాన్ని పొందనున్నారు. వ్యాపార నిర్మాణం, విస్తరణ, నిలకడ వంటి అంశాలపై ఆచరణాత్మక అవగాహన కలుగుతుంది. సాంకేతికత పరిణామాలను అనుసరించి ఆలోచనలను ముందుకు తీసుకెళ్లే ధైర్యం, దృష్టి, నైపుణ్యాలను ఈ శిక్షణ అందిస్తుందని హెచ్ఎంఏ అధ్యక్షుడు అల్వాల దేవేందర్ రెడ్డి తెలిపారు.దేశ జనాభాలో 65 శాతం మంది యువతలోనే ఉన్నందున వారి శక్తిని ఆవిష్కరణ, సంస్థాపక దిశగా మలచాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. సాంప్రదాయ శిబిరాల మాదిరిగా కాకుండా ఈడీపీలో లీనమయ్యే అభ్యాసం, ఆచరణాత్మక పరిచయం, కొత్త ఆలోచనల పెంపుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్టు వివరించారు. ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఏఐఎంఏ)తో అనుబంధంగా ఆరు దశాబ్దాలుగా సేవలందిస్తున్న హెచ్ఎంఏ, నిర్వహణ నైపుణ్యం, నాయకత్వ వికాసం, జ్ఞాన భాగస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తోంది. విద్యార్థుల స్టూడెంట్ చాప్టర్ ప్రారంభం, ఈడీపీ శిక్షణ ద్వారా యువతను మారుతున్న వ్యాపార ప్రపంచానికి సిద్ధం చేయడమే తమ ఉద్దేశమని హెచ్ఎంఏ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవంలో హెచ్ఎంఏ కార్యదర్శి వాసుదేవన్, మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్, నగేష్ విశ్వనాథం, ఫెసిలిటేటర్లు శివధర్ సోమ, రవి చాద, హెచ్ఎంఏ సీఓఓ శివరామ్ టెకురు, లండన్ మేనేజ్‌మెంట్ అకాడమీ ప్రిన్సిపాల్ సుప్రియా శ్రీవాస్తవ, అధ్యాపకులు షిఖా వాఘ్మే, విద్యార్థులు పాల్గొన్నారు.

## 860 గ్రాముల బరువుతో జన్మించిన పసికందును రక్షించిన, శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్ వైద్య బృందం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్ వైద్య బృందం అరుదైన విజయం సాధించింది. కేవలం 28 వారాల గర్భధారణకే 860 గ్రాముల బరువుతో జన్మించిన పసికందును విజయవంతంగా చికిత్స చేసి, ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేసింది. ఎస్ ఎస్ ఎచ్ ఎచ్ నిజాంపేటలో ఎమర్జెన్సీ రూంలో పుట్టిన పసికందును, అత్యంత క్లిష్ట పరిస్థితిలోనే మొదటి రోజే కొండాపూర్‌కి తరలించారు. ఆసుపత్రిలో చేరినప్పుడు పసికందుకు తీవ్రమైన ఇన్ఫెక్షన్, షాక్, శ్వాసకోశ వైఫల్యం వంటి సమస్యలు ఉండటంతో వెంటిలేటర్ సపోర్ట్ అవసరమైంది. పసికందును ఇన్క్యుబేటర్‌లో ఉంచి అత్యవసర వైద్య సంరక్షణ అందించారు. ఆధునిక యాంటీబయాటిక్స్, ఊపిరితిత్తుల కోసం సర్ఫాక్టంట్ థెరపీ, గుండె స్థిరీకరణ కోసం మందులు వాడటం ద్వారా పసికందు పరిస్థితి క్రమంగా మెరుగుపడింది. మెకానికల్ వెంటిలేషన్ నుంచి మొదలుకొని, నాన్-ఇన్వేసివ్ వెంటిలేషన్ , ఆపై హై-ఫ్లో నాజల్ కాన్యులా, చివరికి సహజ శ్వాస (రూం ఎయిర్) వరకు దశలవారీగా తగ్గించారు.ఆసుపత్రి ఉన్నంత కాలంలో మూడు సార్లు పసికందుకు జాండిస్ వచ్చింది. కానీ సమయానికి ఇంటెన్సివ్ ఫోటోథెరపీ ఇవ్వడం ద్వారా పూర్తిగా కోలుకుంది. ముఖ్యంగా, బ్రాంకోపల్మనరీ డిస్ప్లాసియా, నెక్రోటైజింగ్ ఎంటెరోకోలైటిస్, ఇంట్రా వెంట్రిక్యులర్ హీమరేజ్ వంటి పెద్ద సమస్యలు ఏవీ రాలేదు. 50 రోజులపాటు ఎన్ఐసియూ సంరక్షణ అనంతరం, పసికందు 1.57 కిలోల బరువుతో ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యింది. తల్లి కంగారూ మదర్ కేర్), పలదై ఫీడింగ్, ఇంటి సంరక్షణ పద్ధతులపై శిక్షణ పొందింది.ఈ పసికందు హోలిస్టిక్ సిబ్బందిలో ఒక ఁరికి మనవడు/ మనవరాలు. ఆర్థికంగా భరించలేని కారణంగా, తక్కువ ఖర్చుతోనే ఆసుపత్రి నిర్వహణ వైద్య బృందం అండగా నిలిచాయి. పిల్లల వైద్యులు, నియోనటాలజీ టీమ్ కృషితో, ఆసుపత్రి మేనేజ్‌మెంట్ సహకారంతో పసికందు ప్రాణం దక్కింది.ఈ సందర్భంగా పిల్లల వైద్య బృందం ఇలా పేర్కొంది: సమయానికి సరైన చికిత్స, నిపుణుల కృషి, కరుణతో కూడిన వైద్య సంరక్షణ ఉంటే అతి చిన్న పసికందులు కూడా ఆరోగ్యంగా బతికి బట్టకాగలరు. ఇది మా ఆసుపత్రి యొక్క హోలిస్టిక్ వైద్య విధానానికి నిదర్శనం."శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ, సమాజానికి అందుబాటులో ఉండేలా అధునాతన వైద్య సేవలను తక్కువ ఖర్చుతో అందించడం, సిబ్బంది కుటుంబాలు సహా ప్రతి ఒక్కరికీ వైద్యానికి మించిన సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించింది.

## 2025 లో 1.73 కోట్ల జీవితాలకు శక్తినిచ్చిన సంస్థ ఇండస్ టవర్స్

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచంలోని అగ్రగామి టెలికాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీలలో ఒకటైన ఇండస్ టవర్స్ లిమిటెడ్ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి, తన ప్రధాన %జూ=% కార్యక్రమాలు "సక్షమ్" మరియు "ప్రగతి" ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 1.73 కోట్ల మంది జీవితాలను ప్రభావితం చేసింది. భారత ప్రభుత్వ జాతీయ ప్రాధాన్యతలు అయిన డిజిటల్ ఇండియా, బేటీ బచావో బేటీ పడావో, స్కిల్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా ఇండస్ టవర్స్ సీఎస్ఆర్ వ్యూహం కొనసాగుతోంది. అదే సమయంలో, సంస్థ యూఎన్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ సాధనకు కూడా తోడ్పడుతోంది. 2030 నాటికి 15 కోట్ల మంది జీవితాలను ప్రభావితం చేయాలనే దృష్టితో ముందుకు సాగుతున్నామని, ఇండస్ టవర్స్ క్రో పుష్కర్ సింగ్ కటారియా తెలిపారు. ఆయన అన్నారు. ఇండస్ టవర్స్ సామాజిక బాధ్యత గుండెకాయలో ప్రజల జీవితాలను మార్చే సంకల్పమే ఉంది. తక్షణ అవసరాలు తీర్చడమే కాకుండా, భవిష్యత్తు నిర్మించుకునే శక్తిని సమాజంలోని వెనుకబడిన వర్గాలకు అందించేందుకు మా సాక్షమ్, ప్రగతి కార్యక్రమాలు కృషి చేస్తున్నాయి. ఇండస్ టవర్స్ డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ పై ప్రత్యేక దృష్టి పెట్టి, బాలికలు, మహిళల ఆరోగ్యం, శుభ్రత, శానిటేషన్ సౌకర్యాలను మెరుగుపరుస్తోంది. విద్య, నైపుణ్య అభివృద్ధి ద్వారా వ్యక్తులు ఆత్మవిశ్వాసంతో సమాజానికి తోడ్పడేలా ప్రోత్సహిస్తోంది. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఎనర్జీ, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ రంగాలలో కూడా ముందంజలో ఉంది. డిజిటల్ ఇండియా మిషన్ లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ లిటరసీ పెంపొందిస్తూ, డిజిటల్ డివైడ్ తగ్గించేందుకు చర్యలు తీసుకుంటోంది. దేశంలోని ప్రతి మూలకు అవకాశాలను అందించాలన్న లక్ష్యంతో ఒకేసారి కోట్లాది జీవితాలను సాధికారత దిశగా నడిపిస్తోంది.

## ఆలరించిన ఐదవ రోజు ప్రవచన సప్తాహం



వనస్థలిపురం, మేజర్‌న్యూస్:శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీనివాసపురం వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సోమవారం రాత్రి వనస్థలిపురం భక్త సమాజం, సుగ్గన శ్రీ రాములు సంయుక్త సమర్పణలో ప్రవచన సప్తాహ కార్యక్రమం ఐదవ రోజు శ్రీ మతి పంచాబ్జుల జయ శ్రీ వారు శ్రీ చంద్రశేఖర అష్టకం ప్రవచనం నకు ఎక్కువ సంఖ్యలో మహిళా భక్తులు హాజరై మార్కండేయ చరిత్ర, చంద్రశేఖర అష్టక వైభవాన్ని ఆలకించి భక్తితో ఆనందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాలరెడ్డి, వారి కార్యవర్గ సభ్యులు సుగ్గన శ్రీ రాములు, భక్తులు, అభిమానులు పాల్గొన్న ఈ కార్యక్రమం సందర్భంగా ప్రవచన కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం సంతోషదాయకమని, ఇలాంటి ప్రవచనాలకు అధిక సంఖ్యలో హాజరై ప్రోత్సహించడం ఎంతో అవసరమని వనస్థలిపురం భక్త సమాజం తరపున సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. కార్యక్రమానికి పెద్దలతో పాటు పిల్లలను కూడా తీసుకురావడం వల్ల భక్తి శ్రద్ధలతో పాటు మంచి అలవాట్లను, సంప్రదాయాలను వారిలో నింపాల్సిన అవసరం ఉందన్నారు

## చార్మినార్ డివిజన్ వినాయక మండపాల నిర్వాహకుల సమావేశంలో పాల్గొన్న సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం రాత్రి సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా ప్రత్యేకంగా హుస్సేనీఆలంలోని పాల్కి గార్డెన్‌లో చార్మినార్ డివిజన్‌లోని అన్ని వినాయక మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక విగ్రహాలను సకాలంలో నిమజ్జనానికి తరలించేందుకు మండపాల నిర్వాహకులు పూర్తిగా తమ పోలీసులకు సహకరించాలన్నారు. ఈనెల 6వ తేదిన జరిగే గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేవిధంగా భాగ్యనగర్ ఉత్సవ సమితి, మండపాల నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలన్నారు. డి.జె.లను పూర్తిగా నిషేధించామని, ఏ ఒక్కరుకూడా డి.జె.లను వినియోగించవద్దని ఆమె కోరారు. ఈ సమావేశంలో చార్మినార్ డివిజన్ ఏ.సి.పి. పి. చంద్రశేఖర్,హుస్సేనీఆలం,కమటాటీపురా ఇన్‌స్పెక్టర్లు,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి పవన్ మిశ్రా,బి.జె.పి.గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్,జిత్తు,నితీష్ అగర్వాల్‌లుకూడ పాల్గొని ప్రసంగించారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
3 సెప్టెంబర్ 2025

# సౌత్ వెస్ట్ జోన్ కార్యాలయంలో సమీక్షా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన సి.పి. సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ సోమవారం మెహిదీపట్నంలోని సౌత్ వెస్ట్ జోన్ కార్యాలయంలో జోన్‌కు సంబంధించిన పోలీసు అధికారులతోకల్సి ప్రత్యేకంగా రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జోన్‌లోని లా అండ్ ఆర్డర్ ,ట్రాఫిక్ ఇతర పోలీసు అధికారులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించి, గణేష్ ఉత్సవాల నిమజ్జనం సాఫీగా సాగేందుకు తీసుకోవల్సిన భద్రతా చర్యలపై కమీషనర్ అధికారులకు తగిన దిశా,నిర్దేశం చేశారు. అనంతరం కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని,భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. మండపాలవద్ద అసాంఘిక శక్తులపై,పిక్‌పాకెటర్లపై,ఈవ్ టీజర్లపై,గొలుసు దొంగతనం వంటి నేరాలను నివారించడానికి స్థానిక పోలీసులు,షీ టీమ్స్,వాలంటీర్లు నిరంతరం నిఘా ఉంచాలని ఆయన కోరారు. వినాయక విగ్రహాలు నిమజ్జనంకు తరలించే రూట్ మ్యాప్‌ను ఖచ్చితంగా క్రమ పద్ధతిలో వెళ్ళేవిధంగా పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ముందు జాగ్రత్తగా రాత్రి పూట విగ్రహాలవద్ద నిర్వాహకులు,వాలంటీర్లు తప్పని సరిగ్గా ఉండేలా చూసుకోవాలని,సాధారణంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం సమయంలో జరిగే లోటుపాట్ల గురించి,శాంతిభద్రతల విషయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపైకూడా ఈ సమావేశంలో చర్చించారు.ఈ సమీక్షా సమావేశంలో సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ ,స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. కె. అపూర్వరావు,ట్రాఫిక్ డి.సి.పి. ఆర్. వేంకటేశ్వర్లు,డి.సి.పి. ఎం.ఏ. బారి,అదనపు డి.సి.పి. ఇక్బాల్ సిద్దిఖీతోపాటు పలువురు డివిజన్ల ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ ప్లాట్ల ఈ - వేలం

## ప్రీ బిడ్ సమావేశానికి విశేష స్పందన

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ తుర్కయంజాల్‌లోని 12 ప్లాట్ల ఈ-ఆక్షన్ కి సంబంధించి సెప్టెంబర్ 17న నిర్వహించబోయే ఈ వేలం ప్రీ-బిడ్ సమావేశాన్ని మంగళవారం ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు నిర్వహించింది. ఈ సమావేశానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ సమావేశంలో హెచ్ఎండిఏ ఎస్టేట్ మేనేజ్మెంట్ విభాగం నుండి డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి వేలం ప్రక్రియను కులంకుశంగా వివరించారు. ఎంఎస్టిసి ప్రతినిధులు ఈ-ఆక్షన్ విధానం గురించి ప్రజెంటేషన్ ఇవ్వగా, కెపిఎంజి సంస్థ ప్రతినిధులు ఈ ప్రదేశం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యత మరియు భవిష్యత్ అభివృద్ధి అవకాశాలను వివరించారు. సమావేశంలో పాల్గొన్నవారి అన్ని ప్రశ్నలకు హెచ్ఎండిఏ మరియు ఎంఎస్టి సి అధికారులు సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు. హెచ్ఎండిఏ ప్రీ బిడ్ సమావేశము సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. . ఈ సమావేశంలో ధన్‌మోహన్ సింగ్,



ఈ ఈ, హెచ్ఎండిఏ , సత్యనారాయణ( ఏపీ ఓ) అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్, కె. శ్రీకాంత్ రెడ్డి, (పిఆర్వో) పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ , మరియు ప్లానింగ్ %డ% ఇంజనీరింగ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాబుల్ డిస్‌ప్లేస్ దేశంలోనే అతిపెద్ద దూరదర్శిని విడుదల




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : స్వదేశీ సాంకేతిక సంస్థ వాబుల్ డిస్‌ప్లేస్ దేశీయ వినోద రంగంలో కొత్త అధ్యాయం రాసింది. ఇండ్‌కల్ సాంకేతిక పరిజ్ఞానానికి చెందిన ఈ సంస్థ, ఇప్పటివరకు లభించిన దానికంటే అతిపెద్దదైన మాగ్జిమస్ శ్రేణి 116.5 అంగుళాల దూరదర్శినిని ఆవిష్కరించింది. శత శాతం క్యూఎల్ఈడి తెరతో పాటు 5,184 కాంతి నియంత్రణ ప్రాంతాలు కలిగిన అధునాతన సూక్ష్మ ఎల్ఈడి సాంకేతికత, 2,000 నిట్స్ ప్రకాశం, డాల్బీ దర్శన శ్రవణ మద్దతుతో ఈ దూరదర్శిని గృహ వినోదానికి చిత్రమందిర స్థాయి అనుభూతిని అందించనుంది. 240 వాట్ల 6.2.2 ధ్వని వ్యవస్థ, ప్రత్యేకంగా అమర్చిన వూఫర్లతో ఈ పరికరం లివింగ్ రూమ్‌ను చిత్రమందిరంగా మార్చుతుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ శ్రేణిలో 116.5 అంగుళాల దూరదర్శిని తో పాటు 98, 86 అంగుళాల రూపకల్పనలు కూడా వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. ఆండ్రాయిడ్ 14 ఆధారంగా రూపొందిన గూగుల్ దూరదర్శిని 5.0 రూపకల్పనతో నడుస్తున్న ఈ పరికరం, 4కె 144 హెర్ట్జ్ నూతనీకరణ సామర్థ్యాన్ని కలిగి ఉండటం వల్ల గేమింగ్‌కు అత్యంత అనుకూలమని వివరించారు. “భారతీయ వినియోగ వస్తువుల రంగానికి నేడొక చారిత్రాత్మక సందర్భం. మాగ్జిమస్ శ్రేణి కేవలం ఒక దూరదర్శిని మాత్రమే కాదు, ప్రపంచ స్థాయి వినోదాన్ని భారతీయ గృహాల్లోకి తీసుకువచ్చే కొత్త శకం” అని ఇండ్‌కల్ సాంకేతిక సంస్థ అధినేత ఆనంద్ దూబే తెలిపారు. భారతీయ వినియోగదారుల అభిరుచులను దృష్టిలో పెట్టుకుని ఆధునిక సాంకేతికతను మిళితం చేయడమే తమ లక్ష్యమని, ఆ దిశగా వాబుల్ డిస్‌ప్లేస్ ముందడుగు వేస్తోందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు.

# 4న ఒరిస్సా డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నృత్య రూపక ప్రదర్శనలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 2 : భువనేశ్వర్‌లోని ఒరిస్సా డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4వ తేదీ గురువారం సాయంత్రం భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సౌజన్యంతో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రసభివ పేరిట ప్రత్యేకమైన నృత్య ప్రదర్శనలు ప్రదర్శిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ‘రసభివ – చారిత్రకం నుండి శాశ్వతం వరకు’ ఒకే వేదికపై రెండు నృత్య శైలులు, ఇద్దరు గురువులు, రెండు అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ప్రదర్శిస్తారని వివరించారు. పద్మశ్రీ డాక్టర్ అరుణ మొహంతి, పద్మశ్రీ డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ దర్శకత్వం వహించిన భారతదేశపు గొప్ప స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరైన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చరిత్రను భరతనాట్య శైలిలో అద్భుతమైన నృత్య రూపకాన్ని శంకరానంద కళాక్షేత్ర బృందం ప్రదర్శిస్తారని, ఒడిస్సీ నృత్య అకాడమీ, భువనేశ్వర్‌లోని ఒరిస్సా నృత్య అకాడమీ ఆధ్వర్యంలో గీత మహత్యం నృత్య రూపకాలను ప్రదర్శిస్తారని వివరించారు. కళ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లో ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం జరిగింది. పంజాగుట్ట సర్కిల్‌లో ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద రాజకీయ ప్రముఖులు, స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి కెవిపి రామచంద్రరావు, ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్, పలువురు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు ప్రత్యేకంగా వచ్చి పూలమాలలు సమర్పించి గౌరవనివాళులు అర్పించారు. వైయస్ ప్రజా సంక్షేమ పథకాల గురించి గుర్తుచేసుకుంటూ ఆయన చూపిన మార్గదర్శకం నేటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోయిందని ప్రసంగించారు. ఇక పిసిసి సభ్యుడు, బిల్డర్, సినీ నిర్మాత డాక్టర్ గోవింద వెంకటరావు కూడా కార్యక్రమంలో పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు అర్పించారు. ఆయన మాట్లాడుతూ వైయస్ పాలనలో పేదలకు, రైతులకు, సాధారణ ప్రజలకు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. స్థానిక మహిళలు, యువత, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై “వైయస్సార్ అమరావీరుడు” అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ వైయస్ ఆలోచనలే భవిష్యత్ తరాలకు దిశానిర్దేశం చేస్తాయని, ఆయన కలలు నిజం చేసుకోవడమే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. పంజాగుట్ట చౌరస్తా అంతా ఒక వేడుక వాతావరణాన్ని తలపిస్తూ, వైయస్‌ను స్మరించుకుంటూ జయజయధ్వానాలు వినిపించాయి.

# స్పష్టా ఐ హాస్పిటల్ ప్రారంభం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్పష్టా ఐ హాస్పిటల్ నూతనంగా ప్రారంభించిన సందర్భంగా మంగళవారం నుండి సెప్టెంబర్ 5వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 8:30 గంటల వరకు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఆధునిక సదుపాయాలతో కూడిన, నాణ్యత ప్రమాణాల కంటి వైద్య సేవలు అందించబడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. రాధా దొండపాటి, బాబు వాసంశెట్టి (హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు), కె. నాగేంద్రబాబు (మేనేజింగ్ పార్టనర్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్), డా. కె. హర్షిత రెడ్డి, డా. కె. నస్రీన్ తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ పార్టనర్, అడ్మినిస్ట్రేటర్ కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆపరేషన్ థియేటర్ త్వరలో అందుబాటులోకి రానుందని, దీనికి అవసరమైన పరికరాలు అమెరికా, యూరప్ నుండి దిగుమతి చేయబడుతున్నాయన్నారు. ఇప్పటికే లింగంపల్లి స్పష్టా ఐ హాస్పిటల్‌లో సాధించిన అనుభవంతో ఈ కొత్త బ్రాంచ్‌ను ప్రారంభించామని, త్వరలో హైదరాబాద్‌లో మరిన్ని బ్రాంచ్‌లు ప్రారంభించే సంకల్పం ఉందని పేర్కొన్నారు. అనంతరం డా. నస్రీన్, సౌమ్య, శారద, సిరిషా, అభినయ, విష్ణు, మాధుకర్ తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మధుకర్, విష్ణు, మార్కెటింగ్ మేనేజర్లు రాజా గౌడ్, రాజా బాబు తదితరులు పాల్గొన్నారు. బచుపల్లి, మల్లంపేట్, నిజాంపేట్, ప్రగతి నగర్ పరిసర ప్రాంత ప్రజలు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక మండపాలను సందర్శించిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఆదివారం రాత్రి వెస్ట్ జోన్ పరిధిలోని మధురనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల వినాయక మండపాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జోన్‌లోని లా అండ్ ఆర్డర్ ,ట్రాఫిక్ ఇతర పోలీసు అధికారులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా నిమజ్జనం సాఫీగా సాగేందుకు తీసుకోవల్సిన భద్రతా చర్యలపై కమీషనర్ అధికారులకు తగిన దిశా,నిర్దేశం చేశారు. అనంతరం కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని,భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. మండపాలవద్ద అసాంఘిక శక్తులపై,పిక్‌పాకెటర్లపై,ఈవ్ టీజర్లపై,గొలుసు దొంగతనం వంటి నేరాలను నివారించడానికి స్థానిక పోలీసులు,షీ టీమ్స్,వాలంటీర్లు నిరంతరం నిఘా ఉంచాలని ఆయన కోరారు. ముందు జాగ్రత్తగా రాత్రి పూట విగ్రహాలవద్ద నిర్వాహకులు,వాలంటీర్లు తప్పని సరిగ్గా ఉండేలా చూసుకోవాలని,సాధారణంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం సమయంలో జరిగే లోటుపాట్ల గురించి,శాంతిభద్రతల విషయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపైకూడా ఈ సమావేశంలో చర్చించారు.ఈ సమీక్షా సమావేశంలో వెస్ట్ జోన్ డి.సి.పి. ఎస్.ఎం. విజయ్‌కుమార్,స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. కె. అపూర్వరావు, ట్రాఫిక్ డి.సి.పి. బి.కె. రాహుల్ హెడ్గే,అడిషనల్ డి.సి.పి. ఇక్బాల్ సిద్దిఖీ, టాస్క్‌ఫోర్స్ ,వెస్ట్ జోన్‌లోని అడిషనల్ డి.సి.పి.,ఏ.సి.పి.లు,అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌వెస్ట్‌మెంట్ ఐ.పి.ఓ. అలాట్‌మెంట్ ఫ్రాడ్‌కు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ నగర సైబర్ క్రైమ్ పోలీసులు ఇన్‌వెస్ట్‌మెంట్ ఐ.పి.ఓ. అలాట్‌మెంట్ ఫ్రాడ్‌కు పాల్పడిన ఓ నిందితుడిని అరెస్టు చేసి సోమవారం రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి డి.సి.పి. తెలిపిన వివరాల ప్రకారం .....విశాఖపట్నం జిల్లాకు చెందిన బొబ్బరి శ్రీనివాస్‌రావు (34), వృత్తిరీత్యా హౌజింగ్ లోన్లు ఇప్పించే పనులు చేసేవాడు. అధికంగా డబ్బులు సంపాదించాలనే దురాశతో,ఏకంగా ఇతను యాక్సిస్ బ్యాంకులో ఖాతా తెరిచి,తాను చేపట్టే మోసపూరితమైన వ్యాపార లావాదేవీలపట్ల అమాయకులు త్వరగా వలలో పడేందుకు కావాలనే యాక్సిస్ బ్యాంకును ఆసరా తీసుకుని,అక్రమ మార్గంలో అమాయకులను నమ్మించి,మోసగించి,వారికి ఐ.పి.ఓ.లో డబ్బులు డిపాజిట్‌చేస్తే,అధికంగా డబ్బులు సంపాదించుకోవచ్చంటూ వాట్సాప్‌లో మెసెజ్‌లు పెట్టారు. ఈ వాట్సాప్ మెసెజ్‌కు కొందరు అమాయకులు నమ్మి యాక్సిస్ బ్యాంకులో డబ్బులను నిందితుడి ఖాతాలో డిపాజిట్ చేశారు.



ప్రారంభంలో డబ్బులు ఇన్వెస్ట్‌మెంట్ చేసిన వారికి బాగా లాభాలు వస్తున్నామంటూ వారికి నకిలి షేర్ వివరాలను ప్రదర్శించి,వారిని నిండా మోసగించాడు. ఇదిలా ఉండగా ఓ 63 ఏళ్ళ వృద్దులు ఈ ఇన్‌వెస్ట్‌మెంట్ ఐ.పి.ఓ.లో అలాట్‌మెంట్‌కోసం డబ్బులు డిపాజిట్‌చేస్తే,అతనికి అనుమానం రావడం, అతను తాను పెట్టిన పెట్టుబడి అంతా మోసం అంటూ వెంటనే నగర సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు నిందితుడిని అరెస్టుచేసి,అతనివద్దనుంచి రెండు సిమ్ కార్డులు,రెండు మొబైల్ ఫోన్లు, మూడు పాస్ బుక్కులు,ఏడు డెబిట్ కార్డులు,13 చెక్ బుక్కులను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ మట్టం రాజు,పి.సి.లు సిహెచ్. సునీల్‌కుమార్,పి.ఆశోక్,ఎం.గణేష్,సుదర్శన్, ఎం. రాజేందర్‌లు పాల్గొన్నారు.

## వారసత్వ వ్యాపారంలో సొంతం చేసుకునే అవకాశాన్ని అందిస్తున్న బరోడా, పరిబాస్ బిజినెస్ కాంగ్లోమరేట్స్ ఫండ్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశం లోని ప్రతిష్టాత్మక వారసత్వ వ్యాపారాల్లో ఒక భాగాన్ని సొంతం చేసుకోవాలని ఎప్పుడైనా ఆలోచించారా?చాలా మంది పెట్టుబడి దారులకు ఈ అవకాశం తీరని కలగానే కనిపిస్తుంది. తరతరాలుగా భారత వ్యాపార సమ్మేళనాలు అసాధారణమైన అనుసరణ, వైవిధ్యీకరణ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తూ, తమ ఆర్థిక ప్రభావాన్ని నికొనసాగించడానికి పెంచుకోవడానికి వీలు కల్పించాయి. కాలక్రమేణా, ఈ సంస్థలు బహుళ-తరాల సమ్మేళనాలుగా రూపాంతరం చెంది, నేడు భారత ఆర్థిక వ్యవస్థకు బలాన్నిచ్చే ప్రధాన శక్తులుగా నిలుస్తున్నాయి. ఉప్పు నుంచి ఉక్కు వరకు విస్తరించిన వ్యాపారాలలో డజన్ల కొద్దీ లిస్టెడ్ కంపెనీలను కలిగిన పెద్ద సమ్మేళనాల సందర్భంలో,వాటిలో ఏ కంపెనీ మెరుగైన పనితీరు కనబరుస్తుందో గుర్తించడం చాలా మంది పెట్టుబడి దారులకు సవాలుగా మారుతోంది. భారతదేశం లోని ఐకానిక్ వ్యాపార సమూహాలలో భాగస్వామ్యం కావడానికి మార్గం చూపుతూ, బరోడా బిఎన్పి పారిబాస్ బిజినెస్ కాంగ్లోమరేట్స్ ఫండ్‌ను ప్రవేశపెడుతోంది. ఈ ఫండ్ భారత వ్యాపార సమ్మేళనాలలో భాగమైన సంస్థలపై దృష్టి సారించిన వైవిధ్యభరితమైన పోర్ట్ఫోలియో ద్వారా పెట్టుబడి అవకాశాలను అందించడానికి రూపుదిద్దుకుంది. కొత్త ఫండ్ ఆఫర్ సబ్స్క్రిప్షన్ కోసం సెప్టెంబర్ 2,న ప్రారంభమై 15న ముగుస్తుంది. పెట్టుబడిదారులు నెలకు కేవలం ?500 ద్వారా సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ ద్వారా భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ వ్యాపార సమూహాలలో భాగస్వామ్యం కావచ్చు,ఈ సమయంలో ప్రొఫెషనల్ ఫండ్ మేనేజర్లు విశ్లేషకులు పెట్టుబడికి అనువైన కంపెనీలను ఎంపిక చేస్తారు. మా బరోడా పారిబాస్ బిజినెస్ కాంగ్లోమరేట్స్ ఫండ్ ద్వారా పెట్టుబడిదారులు భారతదేశంలో జాబితా చేయబడిన వ్యాపార సమ్మేళనాల్లో బహుళ-తరాల భాగస్వామ్యం సాధించగలరు. ఈ సమ్మేళనాలు సాధారణంగా వైవిధ్యభరితమైన ఆదాయ ప్రవాహాలు, మూలధనానికి సులభమైన ప్రాప్యత, బలమైన బ్రాండ్ ఖ్యాతి కస్టమర్ ట్రస్ట్ ద్వారా లాభం పొందుతాయి. ఇవి కొత్త వ్యాపార ప్రారంభాలను కూడా ప్రారంభ దశలోనే పోటీ ప్రయోజనంతో మద్దతు చేస్తాయని మిస్టర్ సంజయ్ చావ్లా, చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్-ఈక్విటీ, బరోడా పారిబాస్ అసెట్ మేనేజ్మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ పథకం సెలెక్ట్ బిజినెస్ గ్రూప్స్ ఇండెక్స్‌ను బెంచ్‌మార్క్‌గా ఉపయోగిస్తూ,కనీసం నాలుగు వ్యాపార సమ్మేళన సమూహాల్లో పెట్టుబడి పెడుతుంది, ప్రతి గ్రూప్ ఎక్స్పోజర్ నికర ఆస్తులలో 25% వద్ద ఉంటుంది. ఈ ఫండ్‌ను సీనియర్ ఫండ్ మేనేజర్ జితేంద్ర శ్రీరామ్, ఫండ్ మేనేజర్ రీసెర్చ్ అనలిస్ట్ కుశాంత్ అరోరా సంయుక్తంగా నిర్వహిస్తున్నారు."గ్లోబల్ రీఫోకసింగ్, ఫ్యామిలీ స్ప్లిట్స్ లేదా తరతరాల మార్పుల వల్ల విలువను వెలికితీసే ప్రయత్నాలలో డీమర్జర్స్ వంటి కార్పొరేట్ చర్యల ద్వారా కూడా వ్యాపార సమూహాలు లాభం పొందుతున్నాయి. ఇవన్నీ ఇలాంటి వ్యాపారాల్లో పెట్టుబడికి బలమైన కేసును మరింత మెరుగుపరుస్తున్నాయని మిస్టర్ జితేంద్ర శ్రీరామ్ స్కీమ్ ఫండ్ మేనేజర్ తెలిపారు.

## తెలంగాణ భాషా, యాస కాపాడుకోవాలి: ఆర్.వై.భరత్ కాంత్ రెడ్డి

### ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తెలంగాణ భాషా, సంస్కృతి, సంప్రాదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని శాతావాహన నగర్ కాలనీ యూత్ అసోసియేషన్ సలహాదారుడు ఆర్.వై.భరత్ కాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని శాతవాహన నగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చిన్నారులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పద్య, గేయాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబిరిచిన వారికి అతిధి మార్తినేని వెంకటేశ్వర రావు,తెలంగాణ రాష్ట్ర ఆడిట్ శాఖ సంచాలకులు, బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీలలో 93 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్తినేని మాట్లాడుతూ,కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్నీ చేపట్టినందుకు నేను మిమ్మల్ని అభినందిస్తు న్నాను. భవిష్యత్తులో తెలంగాణ భాష, సంస్కృతిని ఆదరించాలి. తెలుగు భాష గౌరవింపబడే విధంగా మనమందరం కృషి చేయాలని మారుతున్న జీవనంలో చిన్నారులు, యువత, మన భాష సంస్కృతి, సంప్రాదాయాలు కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిన్నప్పటి నుంచే తెలుగు భాష ను వ్యవహారిక భాషగా అలావాటు చేయాల్సిన బాధ్యత



తల్లిదండ్రుల మీద ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమం చేయడానికి శాతావాహన నగర్ యువజన సంఘం ముందుకు రావాడం చాలా ఆనందదాయకంగా ఉంది. వీరిని ప్రతి ఒక్కరూ స్పూర్తిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుండే తమ లక్ష్యం ఏర్పరుచుకోవాలని పోటీలలో పాల్గొన్న వారికి సూచించారు ఆయన.

## ఈస్ట్ జోన్ పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ సోమవారం ఈస్ట్ జోన్ పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు అధికారులనుద్దేశించి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరిగేవిధంగా అన్ని చర్యలు తీసుకోవాలని,శాంతిభద్రతల పరిరక్షణకు వినాయక నిమజ్జనం సాఫీగా సాగేందుకు తీసుకోవల్సిన అన్ని భద్రతా చర్యలన్ని ఎంతో పకడ్బందిగా ఉండాలని అధికారులకు దిశా,నిర్దేశం చేశారు. భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని,ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా చూడాలని, విగ్రహాలవద్ద ఉన్న లడ్డూ దొంగతనంవంటి ఇతర నేరాలను నివారించడానికి స్థానిక పోలీసులు, వాలంటీర్లు నిరంతరం నిఘా ఉంచాలని, సమస్యలు సృష్టించే వ్యక్తులు,రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉండాలని, రాచకండ కమీషనరేట్లవంటి పొరుగు ప్రాంతాలనుంచి వచ్చే విగ్రహాల వాహనాలకు సరైన పోలీసు ఏస్కార్ట్ ఉండేలా చూడాలన్నారు. రాత్రిపూట విగ్రహాలవద్ద నిర్వాహకులు లేదా, వాలంటీర్లు తప్పని సరిగ్గా ఉండేలా చూసుకోవాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో డి.సి.పి. బి. బాలస్వామి, ఎస్.బి. డి.సి.పి. కె. అపూర్వరావు, సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. ఎస్. చైతన్యకుమార్, అదనపు డి.సి.పి. నర్సయ్య, శ్రీకాంత్‌తోపాటు రెండు జోన్ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ డివిజన్ పరిధిలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ద్వారా బస్తీల్లో ఫ్లాగ్ మార్చ్ ....



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః గోషామహల్ డివిజన్‌లోని మంగళ్‌హాట్,గోషామహల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని బోయగూడ కమాన్,మంగళ్‌హాట్,పురానాపూల్‌లోని గాంధీ విగ్రహం,జుమ్మెరాత్‌బజార్,ఎం.జె.బ్రిడ్జి, బేగంబజార్ ఛత్రీ, మిట్టీకా షేర్, లేబర్ అడ్డా,ఫిష్ మార్కెట్ తదితర ప్రాంతాల్లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో ప్రత్యేకంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో సౌత్ వెస్ట్ జోన్ అదనపు డి.సి.పి. ఇక్బాల్ సిద్దిఖీ, ఏ.సి.పి. సుదర్శన్,ఇన్‌స్పెక్టర్లు ఎం. మహేష్, ఎం. శ్రీనివాసులుతోపాటు డి.ఐ.లు,ఎస్.ఐ.లు పోలీసు బలగాలు పాల్గొన్నారు.



చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ , సిద్ధి గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో మంగళవారం దర్గా చిన్న గౌడ్ ,రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి, చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్, బత్తుల శ్రీనివాస్ రెడ్డి ,మద్ది చైతన్య రెడ్డి ,గోపాల్ గౌడ్, పల్లెల శ్రీనివాసరెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి ,దాసరి సుశాంత్, సంతోష్ రెడ్డి, సాయి కుమార్ రెడ్డి ,వినయ్, ప్రశాంత్ కుమార్ ,మనోహర్, రంజిత్, నిఖిల్ రావు ,చందు ,శరత్ ,యాదగిరి మొదలగువారు పాల్గొని పూజలు నిర్వహించినారు...... **కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్...**